VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం A 193

విశాలాంధ్ర

706035

సంపుటి 7 • విజయవాడ శనివారం ఆషాఢం 21-1880 [జూలై 12-1958] • సంచిక 112

నూనె, నూనె విత్తుల ఎగుమతి సుంకం రద్దు

న్యూఢిల్లీ, జూలై 10

నూనె, నూనె విత్తుల ఎగుమతిపై లోగడ ప్రభుత్వం విధించిన సుంకాలను తక్షణమే రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసింది.

ప్రణాళికా కాలంలో కొండజాతులకు ఇళ్లు

న్యూఢిల్లీ, జూలై 11

ద్వితీయ ప్రణాళికా కాలంలో కొండజాతులవారికి లక్షన్నర ఇళ్లు కట్టించడానికి కేంద్ర ప్రభుత్వం పథకం వేసింది. వీటికి మొత్తం 10 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ ఖర్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా భరిస్తాయి.

నామినేషన్లద్వారా బలం పెంచుకోడానికి ప్రభుత్వ యత్నం

ఆంధ్ర శాసనసభ కార్యకలాపాలను సమీక్షిస్తూ శ్రీ సుందరయ్యగారి విమర్శ

స్త్రీ విద్యాభివృద్ధికి పరిశీలనా సంఘం

అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ వివరణ

హైద్రాబాద్, జూలై 10

"పురుషులకంటే స్త్రీలు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారు. కనుక భారతప్రభుత్వం ప్రజారోగ్యపరిశీలనకు ఒక జాతీయ కమిటిని ఏర్పరచిందనీ, కాలికల విద్యాభివృద్ధిని గురించేకాక, మహిళా జనాభంతటికీ విద్య కరిక్యమయినా ఈ కమిటీ తగు సూచన లను చేస్తుందని కేంద్రసంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నేడిక్కడ తెలియజేశారు.

ఈ జాతీయ కమిటీకి శ్రీమతి దుర్గాబాయి అధ్యక్షురాలుగా నియమించబడిన విషయం విదితమే. ఈ కమిటీలో ప్రముఖ విద్యావేత్తలు కూడా ఉన్నారు.

ఈకమిటీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో స్త్రీ విద్యాభివృద్ధిలో సమస్యలను పరిశీలిస్తుందని ఈసంవత్సరాంతానికి కమిటీకి నివేదిక సమర్పిస్తుందని అన్నారు.

"6-17 సంవత్సరాల మధ్యవయస్సు గల్గిన 5 కోట్లమంది బాలికలలో 18 లక్షలమంది మాత్రమే స్కూళ్ళకు వెడుతున్నారు. ఇందులో 80% మాత్రమే ప్రాథమిక విద్య పొందుతున్నారు. వీరిలో 40% మాత్రమే కొండరీ విద్య నభ్యసిస్తున్నారు. నూటికి ఒక్కరు మాత్రమే కాలేజీ విద్య నభ్యసిస్తున్నారు.

ఈ శోచనీయ స్థితికి మూలకారణాలు ఏమిటో, ఈవిధంగా ఎందుకు జరుగుతోందో, నివారణోపాయాలు ఏమిటో యీ జాతీయ కమిటీ విచారిస్తుంది.

ఎం. బి. బి. ఎస్. కోర్సులు చదివిపెట్టేందు చేరుకొని, స్త్రీలు తాము పొందినశిక్షణనంతను వృథాచేస్తున్నారని ఇటీవల కొందరు ముఖ్యులు చేసిన ప్రకటనలు బాధ్యతారహితమైనవి, అసందర్భమైనవి అని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ పేర్కొన్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా అదే అభిప్రాయం వెల్లడించారని ఒక విలేఖరి తెలియజేయగా, అధికార స్థానాల్లో ఉన్నవారు తగు ఆధారాలు లేకుండా అటువంటి ప్రకటనలు చేయడంలో చాలా జాగ్రత్త వహించాలన్నారు.

స్త్రీ విద్య జాతీయ కమిటీవారు స్త్రీల విద్య గురించి తగు సమాచారం సేకరించడానికి ఒక ప్రశ్నావళిని జారీ చేశారు.

సంక్షేమ కేంద్రాలతో బాటు వస్తూత్పత్తి కేంద్రాల ఏర్పాటు

హైద్రాబాద్, జూలై 10

కేంద్ర సంక్షేమబోర్డు ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్న నాల్గువేల సంక్షేమ కేంద్రాలలో వస్తూత్పత్తి కేంద్రాల స్థాపననిమిత్తం కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ నాల్గుకోట్ల రూపాయలు యిచ్చిందని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ తెలియజేశారు.

పత్రికా విలేఖరులకు శ్రీమతి దుర్గాబాయి ఈ విషయాన్ని వెల్లడి చేస్తూ, ఈ ఆర్థిక సహాయంలో సంక్షేమ కేంద్రాలు సుస్థిరం కాగలవని అన్నారు.

శిక్షణ కేంద్రాలు మాత్రమే స్త్రీలలో ఉత్సాహాన్ని కల్పించలేవనీ, స్త్రీల సంక్షేమం ఆర్థికాభ్యున్నతి మీద ఆధారపడి ఉన్న విషయం గమనించి సంక్షేమ కేంద్రాలకు ఇటువంటి ఉత్పత్తికేంద్రాలనుకూడా ఏర్పరుస్తున్నామనీ, శిక్షణపొంది వచ్చినవారు కనీసం రోజుకి 0-8-0 అయినా ఆర్జించేందుకు వీలు కల్గిస్తామనీ అన్నారు.

పీచు, నేల్కు, చిన్నపరిశ్రమల బోర్డులవారు గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి ఉత్పత్తికేంద్రాలను నెలకొల్పుతారని అన్నారు.

ఈ విధంగా ఉత్పత్తి చేసిన వస్తువుల విడుదలకుకూడా తగుమార్కెట్ చూస్తామని అన్నారు.

స్వల్పకాల శిక్షణ తరగతులు

హైద్రాబాద్, జూలై 10

కనీసం ఎనిమిదవ తరగతి చదివి 25-35 సంవత్సరాలమధ్య వయస్సు కల్గిన స్త్రీలను గ్రామసేవికలుగా, ప్రాథమికోపాధ్యాయురాండ్రుగా, మంత్రసానులుగా, తర్ఫీదు చేయడానికి కేంద్ర సంక్షేమబోర్డు సహాయపడుతుంది.

ఇందులో స్వల్పకాల శిక్షణ ఏర్పాట్లు చేయదలిచామని, సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి తెలిపారు.

మనదేశ స్త్రీలు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారు. కనుక విద్యా స్థాయి తగ్గించవలసి ఉంటుందని అన్నారు. ప్రస్తుత 12-15 సంవత్సరాల వయస్సులో ఉన్న బాలికలకు ఇటువంటి శిక్షణ యిస్తున్నామనీ, ఇటువంటి శిక్షణపొందివెళ్లి పనిచేయడానికి వారుతగినవారుకారనీ అందుచేత 25-35 సంవత్సరాల వయస్సున్న వారికి ఇటువంటి శిక్షణ ఏర్పాటు చేస్తున్నామనీ శ్రీమతి దుర్గాబాయి అన్నారు.

కేంద్ర సంక్షేమ బోర్డు యిచ్చే ధనం భవన నిర్మాణ విస్తృతికేగాని, పరికరాల కొనుగోలుకు గాని, అధ్యాపకులను హెచ్చించడానికి గాని, ట్రైనీలు సాంఘిక సంస్థలకు ఇస్తారు శిక్షణ పొందుతున్నవారిలో అర్హులైనవారికి నెలకు రు 35/- చొరకు స్టయిపెండ్ కూడా యిస్తారు.

ట్రైనీలు సాంఘిక సంస్థలవారు ఈ సహాయం పొందడానికి రాష్ట్ర సంక్షేమబోర్డు సిఫారసు పొందాలి. ఇటువంటి సంక్షేమ కార్యకలాపాలు సాగించుతూ స్త్రీలకు శిక్షణ యివ్వడానికి తగిన స్తోమతున్నిగుంచే అట్టి వారికి కూడా ఈ సహాయం అభించుతుంది.

అనాథ స్త్రీలు, వితంతువులు, పతితలేయు జడినవారు తదితరులకు యిటువంటి శిక్షణ యివ్వడంలో మూడు అవకాశాలు యిస్తారు. అంతమాత్రంచేత మిగిలినవారిని పట్టించుకోరని కాదు. వారికికూడా అవకాశం యిస్తారు.

ద్వితీయ ప్రణాళిక మిగిలిన కాలంలో ఇటువంటి పథకాలను అమలు చేస్తారు. (వి. వి.)

గజ్వేల్ హరిజన కాలనీ కుంభకోణం

కేంద్రప్రభుత్వానికిపంపిన మెమొరాండంలో శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి వెల్లడి

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాదు, జూలై 10

మెదక్ జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో హరిజనుల సేవార్థమని కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక కాలనీ నిర్మించారని, దాని అతిగతీ కనుక్కోకపోవడంవల్ల కాలనీలోని హరిజనులకెంతో నష్టం వాటిల్లిందనీ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు (శ్రీ) ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు కేంద్ర ప్రభుత్వ దేశవ్యవహారాల మంత్రిత్వశాఖకు పంపిన మెమొరాండంలో తెలియజేశారు.

శ్రీ రామచంద్రారెడ్డిగారి మెమొరాండంలో యింకా ఈ క్రింది విషయాలున్నాయి:

"హరిజన కాలనీ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయల్ని మంజూరు చేసింది. ఈ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సోషల్ సర్వీస్ ఆఫీసరుకు అప్పగించింది. ఈ ఆఫీసరు ఈ పనిని తెదబాలయ్య అనే కంట్రాక్టరుకు అప్పగించినట్లు తెలుస్తోంది. పని అప్పగించేముందు కాలనీ నిర్మాణానికయ్యే ఖర్చు ఎంత అవుతుందని పర్యవేక్షించకుండా, కంట్రాక్టర్ నుండి ఎటువంటి సెక్యూరిటీ పొందకుండా యిచ్చి వేశారు. ఫలితంగా కాలనీవల్ల లాభం పొందబోయే ప్రతి హరిజనునిపద్దనుండి తలకొక్కింటికి 200 రూపాయలకు సరిపడా కాయకష్టం చేయించుకున్నారు. ఇట్లాగే ఇంటికి ప్రభుత్వం 500 రూపాయలు వచ్చించింది. సున్నం, యిటుకరాయి తెప్పించామని చెప్పినా, ఏ ఒక్క సామాగ్రీ వినియోగించబడలేదు. గృహ నిర్మాణంలో జరిగిన శ్రద్ధ తీసుకోకపోవడంవల్ల ఇప్పటికే కరి యిళ్ళు కూలిపోయాయి. వర్షాలు కురిస్తే మరికొన్ని పడిపోయే స్థితిలో వున్నాయి.

"హరిజన గృహ నిర్మాణం విషయమై పర్యవేక్షించేందుకు అనధికార సంఘాన్నొకదాన్ని ఏర్పరచవల్సిందిగా జిల్లాకలెక్టర్ వద్దకు అనేసార్లు రాయబారం వెళ్ళినా పట్టించుకోలేదు. రాష్ట్ర సాంఘిక సంస్థ దృష్టికీ, ప్రజాశక్తి సంస్థల దృష్టికీ తీసుకువచ్చినా పట్టించుకోలేదు."

ఈ సంధర్భంగా గజ్వేల్ విశాలాంధ్ర విలేఖరి గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్యగారు ఇంకా ఇలా అన్నారు:

ఈసారి సమావేశంలో యూనివర్సిటీ బిల్లులు, వివిధచట్టాల ఏకీకరణ, విస్తరణ, జెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలు, దాని ప్రారంభం, ప్రయోగాత్మక చర్యగా జిల్లాకొక పంచాయితీ సమితి ఏర్పాటు, పారిశ్రామిక వాణిజ్య సంస్థలోని వారితో సహకారపద్ధతిన ప్రభుత్వ శాఖలలో పనివారికి కేతనాల హెచ్చింపు సమస్య మొదలైనవి ముఖ్యంగా చర్చకు వచ్చాయి.

ఈ అన్ని విషయాలలోను ప్రభుత్వ మొండిపట్టు, ప్రతిపక్ష పార్టీల పట్ల ఉపేక్ష, నామినేషన్ అధికారం ద్వారా అన్ని సంస్థల్లోను తన సభ్యులను నియమించి ఏదో విధంగా మెజార్టీని సంపాదించటం, ప్రజావసరాలపట్ల విపరీతమైన అలక్ష్యం దోగ్తరమైనవి.

యూనివర్సిటీ బిల్లులను తీసుకుందాము. సెనేట్, సిండికేట్‌లను ప్రభుత్వాన్ని ఆశ్రయించుకొనియుండే వారితో నింపడానికి చూస్తున్నారు. ఈ రెండు సంస్థలను ప్రజాస్వామిక పద్ధతులపైపున నిర్మించడానికి నిరాకరిస్తున్నారు. గత సవరణలలో యిచ్చిన హామీకి విరుద్ధంగా ప్రభుత్వ సలహాతో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను నియమించాలని మీరు కోరుతున్నారు. దీనిని సమర్థించుకోడానికి గాను ఇదే పద్ధతిని ఆంధ్ర యూనివర్సిటీ, తిరుపతి యూనివర్సిటీలకు గూడా పాటింపజేయాలని చూస్తున్నారు. అక్కడి సెనేట్‌లు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ఖాతరు చేయడంలేదు.

శాసన మండలి సభ్యత్వం

ప్రభుత్వం నామినేట్ చేసిన 12 మందిలో సగంమందికి రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న ప్రత్యేక అధికృతులుగాని, అర్హతలుగాని ఏమీలేవు. అధికారంలో వున్న పార్టీ ఆశ్రితులవడమే వీరికి గల అర్హత. నామినేట్ చేసిన సభ్యుల్లో శాసనమండలి ఉపాధ్యక్షుడుగా నిలబెట్టడం, నామినేట్ చేసిన సభ్యులలో పలువురు కాంగ్రెసు పార్టీలో చేరడం చూస్తే ఈ నామినేషన్ పద్ధతి ఎంత కుటిలమైనదో స్పష్టమవుతుంది.

అదేవిధంగా పంచాయితీ సమితులలో కూడా ప్రభుత్వంవారు తమ అనుయాయులనే నామినేట్ చేశారు. తప్పితే ప్రతిపక్ష పార్టీల వారి కెవరికీ ప్రాతినిధ్యం యివ్వలేదు. ఉదాహరణకు నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థులనే ఎన్నుకున్నారు. కాని ఈ తాలూకాలో ప్రభుత్వం చేసిన 55 నామినేషన్లలో ఒక కమ్యూనిస్టు సభ్యుడుకూడా లేడు. కలెక్టరు ముగ్గురు కమ్యూనిస్టు సభ్యుల పేర్లు సూచిస్తే ప్రభుత్వం జోక్యం కల్గించుకొని ఆ మూడు పేర్లు కూడా తీసివేయించింది. ఒకవైపున ప్రభుత్వం ఇటువంటి కార్యకలాపాలు అవలంబిస్తూ మరోవైపున ఈ పంచాయితీ సమితులద్వారా ఏదో నూతన శకోదయం అవుతున్నట్టు, నూతన ప్రజాస్వామ్యం ఆవిర్భవిస్తున్నట్టు ప్రజలందరిని ఉత్సాహ పరుస్తున్నట్లు చెబుతున్నది.

ప్రశ్నలకు మంత్రుల సమాధానాలు

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల గురించి అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలు చూస్తే, కనీసంవారు నియమించిన కమిటీలపట్లకూడా వారికి కొంచం గౌరవమైనా ఉన్నట్లు కనపడదు. ఒక మంత్రివర్యుడు సమాధానం చెబుతూ ఈ వేతనాల విషయంలో తాము ఇప్పటికిప్పుడే ఒక నిర్ణయానికి వచ్చేసినట్లు తెలిపారు. పరిశీలనలో ఉన్న ఒక విషయం గురించి మంత్రి ఈ విధంగా చెప్పటం ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాలకు ఎంత అపచారమవుతుందో వేరే చెప్పనవసరం లేదు. ఇది చాలా దురదృష్టకరమయిన విషయం. ఇదే విధంగా భూమిలేని వారికి ప్రభుత్వ బంజరుభూముల పంపకం విషయంలోను, వేడుకళ్ళు నిలుపుదలచేసే విషయంలోను మంత్రులు చెప్పిన సమాధానాలు సానుభూతి సూచకంగా లేవు.

తెలంగాణాకు చట్టాల వర్తింపు

ఆంధ్రలోని చట్టాలను కొన్ని కొన్ని సవరణలతో తెలంగాణాకు వర్తింపజేయడానికి ప్రభుత్వం అనేక బిల్లులను తయారు చేసింది. ఈ విధంగా విస్తరణ, ఏకీకరణ చేస్తున్న బిల్లులన్నింటిని సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలనీ, ఆంధ్ర - తెలంగాణాలో ఇంతవరకు వున్న నిబంధనలను దృష్టిలో పెట్టుకొని అన్ని పక్షాలవారు ఈ కొత్త బిల్లుల గురించి చర్చించవలసి వుందనీ మేము సూచించాము. ఎన్ని పేజీలైతే అన్ని బిల్లులను తెలంగాణా ప్రాంతీయ కమిటీకి పంపాలని కూడా సూచించాము. తమ ప్రాంతానికి వర్తింపజేయనున్న నిబంధనలపై ముందుగా వారితో సంప్రదించవలసివుంటుందని అన్నాము. అధికార సలహాదారుల సహాయంతో యుద్ధప్రాతిపదికన స్థాయిలో ఏ నిర్ణయాలను చేశారో అవే తెలం

(మిగతా 4 వ పేజీలో)

కార్మిక సంఘాలకు శాశ్వతన్యాయవాది

కేరళ కార్మికమంత్రి వివరణ

తిరువనంతపురం, జూలై 10

కార్మిక సంఘాల అభియోగాలను చూడ్డానికి కేరళ ప్రభుత్వం ఒక శాశ్వత న్యాయవాదిని నియమించి ప్రభుత్వ ధనాన్ని అందుకు వెచ్చిస్తున్నదని ప్రజలు విమర్శిస్తున్నట్లు విన్నిన ఆరోపణలను కేరళ కార్మిక మంత్రి శ్రీ థామస్ ఖండించారు.

ఒక్కసారు కార్మిక సంఘాలకు పనిచేసిన అడ్వకేట్ బాలసుబ్రహ్మణ్యధర మీనన్‌ని శాశ్వత వకీలుగా నియమించామనీ, కార్మిక వర్గాలకు ఈ నియామకానికి చాలా హర్షించారనీ ఆయన అన్నారు.

మొన్న శాసనసభలోకచ్చిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ కార్మిక వర్గ ప్రయోజనాలకు ప్రభుత్వ ప్రయోజనాలకు భేదంలేదనీ, అవి పరస్పర విరుద్ధమైనవి కావనీ ఆయన అన్నారు. ప్రభుత్వ నిర్వహణలో కల పరిశ్రమల్లో తీగాదాలు వచ్చినప్పుడు కార్మికులు ఫ్యాక్టరీలుగానూ మేనేజర్లు ముద్దాయిలుగానూ వుంటారని భావించరాదన్నారు.

కార్మికుల తరఫున వాదించడానికి ప్రభుత్వం ఒక శాశ్వతవాదిని నియమిస్తే అది కార్మిక పక్షపాతం అనిపించుకొనదా? అని ప్రశ్నించగా హరిజనులకు ఇతర వేదలకు వకీలును నియమిస్తే అది పక్షపాతం ఎలా కాదో ఇది కూడా పక్షపాతం కాజాలదని థామస్ జవాబిచ్చారు.

ఉద్యోగధర్మం - అంతరాత్మ

తిరువనంతపురం, జూలై 10

ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ప్రభుత్వ ఉత్తర్వుల నిర్వహణలో ఉద్యోగధర్మానికీ, అంతరాత్మకు వైరుధ్యం వస్తే అప్పుడేం చేయాలి అని కేరళ శాసన సభలో ఒకరు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ సమాధానం ఇస్తూ అటువంటప్పుడు ఆ ఉద్యోగి రాజీనామా ఇవ్వాలన్నారు.

ఇటీవల కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ కేరళలో ఒకచోట ప్రసంగిస్తూ ఉద్యోగధర్మానికీ అంతరాత్మకీ వైరుధ్యంవస్తే ప్రభుత్వోద్యోగి అంతరాత్మనే అనుసరించాలి అన్నారు. దానిమీద కేరళ శాసన సభలో ఈ ప్రశ్న వచ్చింది.

లాహోర్‌లోని భారత దౌత్యకార్యాలయం మూసివేత

లాహోర్, జూలై 10

పాకిస్తాన్‌లో మొట్ట మొదట ఎగిరిన భారత పతాకాన్ని నేడిక్కడ తొలగించేశారు. లాహోర్‌లో వున్న భారత దౌత్య కార్యాలయాన్ని మూసివేసే సందర్భంలో ఇది జరిగింది. పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత అక్కడ నెలకొన్న భారత దౌత్య కార్యాలయాలలో ఇదే మొదటిది.

మాస్కోలో భారత వర్తక ప్రతినిధులు

మాస్కో, జూలై 9

వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశచంద్ర నాయకత్వాన భారత వాణిజ్య ప్రతినిధి బృందం వారు మాస్కోలో వర్షాలు పూర్తి జేశారు. వారిప్పుడు బల్గేరియా, యుగోస్లావియా, హంగరీ, తూర్పు జర్మనీ దేశాల్లో పర్యటిస్తారు.

భారతదేశపు జనపనార, టీ, కాఫీ, పొగాకు, గరిటెలు తోటలంటే సోవియట్ ప్రతినిధులకు ప్యాలా ఆసక్తి అనే విషయాలను గురించి వీరు అక్కడి అధికారులతో చర్చించారు. వీరు సోవియట్ ప్రధాన ఉపప్రధాని అనాస్ మికోయాన్‌ని ఇతరులను కలుసుకొన్నారు. 1957 లో జరిగిన వర్తకంకన్నా రెట్టింపుపరిమాణం ఉభయ దేశాలమధ్య సాగించడానికి ఇప్పుడు అవకాశాలు కనిపిస్తున్నాయని శ్రీ సతీశ చంద్ర అన్నారు.

భారత ప్రతినిధి బృందంవారు సోవియట్ భారీ యంత్ర పరిశ్రమలను సందర్శించారు.

అమెరికా ఖండాంతర రాకెట్‌లో ఎలక

కేప్ కానావెరాల్, జూలై 10

అమెరికావారు నేడు ఒక ఎలకను ఖండాంతర రాకెట్టులోపెట్టి ప్రయోగించారు.

ఈ రాకెట్ పొడవు 83 అడుగులు. దీనికి తొమ్మిదులక్షలున్నాయి. ఇక్కడినుంచి 7500 మైళ్ళ ఆకల ఆఫ్రికా కోస్తాలో ఒక దీవికి గురి చూసి ఈ రాకెట్‌ను ప్రయోగించారు.

రాకెట్‌ను ప్రయోగించిన పదిహేను నిమిషాల తర్వాత అది చక్కగా పనిచేసిందని విమానశాఖవారు ప్రకటించారు.

రాకెట్ ముక్కున వున్న ఎలకను తిరిగి పట్టుకోవడం తమ ఆశయమని వీరన్నారు. రాకెట్ అంతరాళం దిగుతుందన్నారు.

మైల్ రైటింగ్ పరీక్షా ఫలితాలు

(రెండవ పేజీలో)

విజయవాడలో వైతరణీనది!

ఆంధ్ర మంత్రి పరిశీలన

విజయవాడ, జూలై 12

విజయవాడలో ఇటీవలరోజులుగా విపరీతమైన వర్షాలతో పల్లపుప్రాంతాలన్నీ మునుగుతూ ముఖ్యంగా కొన్ని రోడ్లన్నీ మోకాలిలోతు నీరు నిల్చి, బళ్ళరాపోలేక చాలా యిబ్బందిగా కలుగుతోంది. కొన్ని కొన్నిచోట్ల గోతులుపడి రిక్షాలు వైకాలోల్లా పడుతున్నాయి.

ముఖ్యంగా ఏలూరురోడ్డు మీద ఈదిరాజుమ్యాడ సమీపాన తూర్పు గవాల ప్రాంతం కష్టం తురికి నష్టపడ్డాడు రెండు అడుగులతోకూడా నీరు కొన్ని వారాలపాటు నిల్చి వుండటం పరిపాటి అయిపోయింది. ఈ సంవత్సరం ఆ రోడ్డు మీద గోతులు ఎక్కువయిపోయి రోజూ పదివాహనాలైనా బోల్తాకొట్టడం పరిపాటిగా జరుగుతున్నది.

ఈవిషయం ఇంతవరకూ - పురపాలక సంఘంవారిని, రహదార్లశాఖవారిని పట్టించుకోలేదు. నేడు ఈ విషయాన్ని ఇక్కడ మకాంచేస్తున్న ఆంధ్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నర్సింగరావు, శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ గోపరాజు సుబ్బరాజుగార్ల దృష్టికి తీసుకురాగా వారు వెంటనేవచ్చి ఆప్రాంతాన్ని పరిశీలించి వెళ్ళారు.

లోకి వెళ్ళి తిరిగి భూపరిధికి వచ్చేటప్పుడు రాకెట్ ముక్కు ఒక చేరా చూట్ ద్వారా భూమ్మీదికి మెల్లిగా దిగుతుందన్నారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఆషాఢమాసం
బహుళ ఏకాదశి రా॥ 10-43
కృత్తిక రా॥ 1-59

విశాలాంధ్ర

శనివారం 12-7-58
శకమాన ఆషాఢం 21-1880

ప్రభుత్వోద్యోగుల సమ్మె హక్కు

ప్రభుత్వోద్యోగులకు సమ్మెలు, ప్రదర్శనలు చేసే హక్కు లేదని పాట్నా హైకోర్టు తీర్మానించింది. ప్రభుత్వోద్యోగులకు ఇతరులకు తేడా వున్నదనీ, అటువంటి హక్కు లిస్తే శిక్షణ చెడిపోతుందనీ న్యాయమూర్తులు తీర్పిచ్చారు.

మధ్య యుగాలలోవలె 20వ శతాబ్దంలో బానిసలుగా బ్రతకడం ఎవరికీ సాధ్యంగాదు. అది సమాజానికి శ్రేయస్కరమూ గాదు. సమాజంలో భాగస్వామిగా నిరంతరం తమ జీవితాన్ని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తూ, ప్రజావసరాల్ని, దేశావసరాల్నీ గుర్తించిన చైతన్యవంతులగు ఉద్యోగులే నైపుణ్యంతో శిక్షణతో మెలగగలుగుతారు.

ఆర్థిక చిక్కులకు లోనై, ఎన్నాళ్ళు చెప్పినా ఆలకించే దిక్కులేక అసంతృప్తితో కుమిలిపోతూ సమాజానికి దూరంగా కూర్చున్న వ్యక్తి దేశానికి ఉపయోగించలేడు; ప్రభుత్వ కార్య కలాపాలను జయప్రదంగానూ కొనసాగించలేడు.

అసంతృప్తిని పోగొట్టుకోవడానికీ, తమకు జరిగిన అన్యాయాన్ని వెల్లడించుకోవడానికీ పౌరులందరికీ రాజ్యాంగ చట్టం కొన్నిహక్కుల్ని గుర్తించింది. ఆ హక్కుల్ని ప్రభుత్వోద్యోగులకు తిరస్కరించడం రాజ్యాంగ చట్టానికి న్యాయం కలిగించడం గాదు.

ఇతరఉద్యోగులు, కార్మికులు మాదిరిగానే ప్రభుత్వోద్యోగులుకూడా జీతాలమీదఆధారపడి జీవించవలసినవారు. అనేక సందర్భాలలో ప్రభుత్వం అనుసరించే వైఖరి వారికి నష్టదాయకంగా పరిణమిస్తోంది. ధరలు పెరిగినా జీతబత్తాలు పెరగడం లేదు. గిట్టని పైఉద్యోగి, అక్రమంగా కినుక వహించి రహస్య ఫైలులో ఒక గీత గీసినా దిగువ ఉద్యోగిభవిష్యత్తుకు అది గొడ్డలిపెట్టుగా పరిణమిస్తుంది. వ్యక్తిగతంగా ఎన్ని సారులు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం. ఇవన్నీ నిత్యానుభవాలే.

ఇలాంటి అన్యాయాల నుండి సంరక్షించబడేందుకే సమిష్టి ఆలోచన, ప్రదర్శన, చర్య బాధితులకు అవసర మౌతూంటాయి. అందుకు సంఘం అవసరం. ఆ సంఘాన్నేర్పరచుకునే హక్కునూ, వాక్ సభా పత్రికా స్వాతంత్ర్యాలనూ రాజ్యాంగ చట్టం గుర్తించింది.

కాని బీహార్ ప్రభుత్వం తమ ఉద్యోగులెవ్వరూ సమ్మెగాని, ప్రదర్శనలు గాని చేయరాదని నిషేధించింది. ఇది న్యాయం కాదని రిట్ వేస్తే హైకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పునే యిచ్చారు.

సంఘాలేర్పరచుకొనే హక్కు అందరితోపాటు ప్రభుత్వోద్యోగులకు కూడా ఉన్నప్పుడు ఆ సంఘం ద్వారా న్యాయంకోసం పోరాడటానికి కూడా హక్కుండాలి. ప్రభుత్వోద్యోగులకు ఆ హక్కును తీసివేసి, కార్మికులకూ, ప్రభుత్వోద్యోగులకూ మధ్య, ప్రయివేటు పరిశ్రమలవారికీ, ప్రభుత్వరంగానికీ మధ్య విచక్షణ చూపడం భావ్యంగాదు.

సంప్రదింపులు, రాయబారాలు, ప్రదర్శనలు అన్నీ విఫలమైనప్పుడే ఏ సంఘంలోనైనా సాధారణంగా అధిక సంఖ్యాకులు సమ్మెకు పూనుకుంటారు. ఆ హక్కును నిరాకరించడం రాజ్యాంగానికి శ్రేయస్కరంగాదు; సమాజానికీ గాదు. అట్టి నిరాకరణవల్ల ప్రభుత్వోద్యోగులలో తీరని అసంతృప్తిజ్వాలలు రేలరేగుతాయేగాని దేశభక్తి ఉట్టిపడదు; క్రమశిక్షణ అభివృద్ధి చెందదు.

ఈ సందర్భంలో రాజ్యాంగ చట్ట మిచ్చిన ప్రాథమిక హక్కును పాట్నా హైకోర్టు భంగం కలించిందనే కాని చెప్తున్నాం.

బొంబాయి మున్సిపల్ సమ్మె పరిష్కరించడంలో సంయుక్త మహారాష్ట్ర సమితి చాకచక్యం

న్యూఢిల్లీ, జూలై 8

బొంబాయి మునిసిపల్ సమ్మె సుఖాంతంగా ముగిసింది. సంయుక్త మహారాష్ట్రసమితి విధాన నిర్ణాయక సంఘానికీ సోషలిస్టులు ఆధ్వర్యానగల వుద్దూర్ సంఘానికీ ఒప్పందం కుదిరింది.

కాంట్రాక్టులో అధికారంలో వున్నది వామపక్షాలవారు. సమ్మె చేసినది కార్మికులు. ఈ స్థితిలో ఎలా పరిష్కారం కానున్నదా అని అంతా ఎదురు చూశారు.

బొంబాయినగరంలో అడుగుపెట్టడానికి కూడా వీల్లేకుండా ఆ సమ్మె కాలంలో చెత్తాచెదారం పేరుకొంది. సమ్మె ముగియగానే పౌరులంతా బరువు దిగినట్లు భావించారు. మున్ముందు అయిదురూపాయల జీతం వెరగక్కలదన్న ఆశాభావంతో కార్మికులు తమకు తాత్కాలికంగా పెరిగిన జీతానికి సంతృప్తి వెల్లడించారు. దీనివల్ల కాంట్రాక్టేమన్ ఆర్థిక వ్యవస్థ తలకిందులయేదేమోనని సంయుక్త మహారాష్ట్ర సమితి సంతృప్తి పడింది. ముమ్ముందు సమ్మెలు వస్తాయన్న భయంకూడా తొలగిపోయినందుకు సంతోషించింది.

ఈ సమ్మెకు చాలా చరిత్రవుంది. సమ్మెను పరిష్కరించిన సంయుక్త మహారాష్ట్రసమితి నైపుణ్యం చరిత్ర ప్రసిద్ధమవుతుంది.

నిరుడు బొంబాయి కాంట్రాక్టేమన్ ఎన్నికల్లో సంయుక్త మహారాష్ట్ర సమితి మెజారిటీ పార్టీగా నెగ్గిన కొద్దివారాల్లోనే వుద్దూర్ యూనియన్ వారు సమ్మె చేస్తామన్నారు. కాని తుదిక్షణంలో సమ్మె పరిష్కారమయింది. ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వ కరువుభత్యం స్కేళ్ళు ఇవ్వడానికీ, ఆ స్కేళ్లు ఇంతకుముందే వున్నవారికి ఇతరరాయితీలు కల్పించడానికి కాంట్రాక్టేమన్ అంగీకరించింది. ఇంటిఅద్దె అలవెన్సు ఎక్కువచేశారు. పాకీపని అలవెన్సు పెంచారు. కరువుభత్యంలో సగం మూల వేతనంలో కలిపారు. కాంగ్రెసువారి హయాంలో ఈ యూనియన్ని గుర్తించలేదు. అలాంటిది సమితివారు దాన్ని గుర్తించారు. సమ్మెలు చేయరాదని పెట్టిన అక్రమ నిబంధనలను తొలగించారు. ఈ సౌకర్యాలవల్ల కాంట్రాక్టేమనకు అదనంగా 60 లక్షల వ్యయం తేలింది.

నిరుడు కేంద్ర కమిషనర్ వారు కేంద్రోద్యోగులకు తాత్కాలికంగా అయిదు రూపాయల కరువుభత్యాన్ని పెంచాలని సిఫార్సు చేశారు. ఆ వెంటనే అదే హెచ్చింపు తమకు కూడా కావాలని వుద్దూర్ యూనియన్ వారు కోరారు.

దీనితో సమితివారికి చిక్కు పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కార్మికుల కిచ్చిన అదనపు సౌకర్యాలవల్ల 60 లక్షల అదనపుభారం కాంట్రాక్టేమనపై పడింది. ఇంకా భారంచేయలంటే పన్నులను పెంచవలసివుంటుంది.

ఇదిలావుండగా యూనియన్ నాయకులైన సోషలిస్టులకు ఆదినుంచీ సమితి అంటే కిట్టదు. అందుకని సమరస రాజీ మార్గాలన్నింటినీవారు తిరస్కరించారు.

ఈ స్థితిలో సమితి విధాన నిర్ణాయక సంఘంవారు ముఖ్యంగా శ్రీ డాంగే, శ్రీ జోషీలు ఈ సమస్యను చేపట్టారు.

దామోదాన అయిదురూపాయల మూల వేతనం పెంచుతామనివారు చెప్పారు. 50 రూపాయలకన్న తక్కువవున్నవారికి అయిదురూపాయలు, ఆపైవారికి కొద్దిగా తక్కువ జీతం పెంచుతామన్నారు. దీనివల్ల కాంట్రాక్టేమనకు 81 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది. కాని యూనియన్ అందుకు ఒప్పుకొనలేదు. అందరికీ సమానంగా అయిదురూపాయల కరువుభత్యం పెంచాలని పట్టుపట్టింది. దానితో సమ్మె ప్రారంభమైంది.

పరిష్కార మార్గాలు

ఈ సమ్మెను సమితివారు ఎలా పరిష్కరించారు?

ఒకటి: నగరజీవితాన్ని స్తంభింపచేసే కీలకస్థానాలలో కాపలికాయడం తప్ప మిగతా ఏ విషయంలోనూ పోలీసు సహాయాన్ని అర్థించరాదని కమిషనరుకు వుత్తర్వులిచ్చారు. ఈ వుత్తర్వులను ఆయన కరకుగా పాలించారు. భూగర్భ మురుగు కాల్వ పంపింగ్ స్టేషనువద్ద అసలు కాపలారేయ లేదు యూనియన్ నాయకులకు సమ్మె కాలంలో రక్షణ స్వాతంత్ర్యాలు పూర్తిగా వున్నాయి. కార్మిక ప్రదర్శనలు ఒక్కొక్కప్పుడు శాంతియుతంగా లేకపోయినప్పటికీ పోలీసులు జోక్యం చేసుకొనడానికి సమితి అనుమతించలేదు.

రెండు: సమితివారు తమ ప్రతిపాదనలను కార్మికులకు వివరించి విజ్ఞాపన చేశారు. సమ్మె వెంటనే రోజూ శ్రీ డాంగే కార్మిక సమావేశంలో ప్రసంగించారు. కార్మికులు చూపిన వివేకతకు ఆయన వారిని శ్లాఘించారు. ఈ వివేకతను సమితివారు విచ్ఛిన్నంచేయబోరనిహామీఇచ్చారు. సమితివారి ప్రతిపాదన ఎంత న్యాయమైనదో వివరించారు. సమ్మెను విరమించవలసిందని విజ్ఞప్తి చేశారు. సమ్మె జరిగినంత కాలమూ సమితివారు ఈ రకమైన సామోపాయాన్నే అనుసరించారు. సంప్రదింపులకుకావలసిన సర్వదా సిద్ధమన్నారు.

మూడు: నగర పారిశుద్ధ్యం విషయంలో పౌరులంతా తోడ్పడాలనీ, రోగాలు రాకుండా చూడాలనీ సమితివారు విజ్ఞప్తి చేశారు. శివాజీ పార్కులో అక్కడుండిలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రజల సమితి విజ్ఞప్తిని బలపరిచారు.

సమితి విజ్ఞాపన ననుసరించి పదిలేలమంది వలంటీర్లు నగర పారిశుధ్యానికి నడుంకట్టారు. ఈ ప్రజాసహకారం ఎక్కువగావున్న పేటలు సాంప్రదాయకంగా కార్మికపేటలే నన్న విషయం గమనించదగ్గది.

ఇలా వుండగా జూలై 21 న సంప్రతింపులు తిరిగి మొదలయ్యాయి. ఒక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందాన్ని వివరించడం కోసం కాంగార్ మైదానంలో జరిగిన బహిరంగసభలో శ్రీ డాంగే ఉపన్యసిస్తూ, కార్మికులు నిరాశతో తిరిగి పనుల్లోకి వెళ్ళవలసిన సమితి అధికతం కాదన్నారు. వారు సర్వంగా తలఎత్తుకొని పనిలోచేరవచ్చునన్నారు. కాంట్రాక్టేమన్‌లో అధికారంలోవున్న సమితి ఒక కొత్త రకం యజమాని అన్న విషయం మీకే తెలుస్తుందన్నారు. ఈ యజమాని నిజమైన ప్రజాప్రతినిధి. ప్రజల గాళ్ళలు, కాళ్ళలు ఈ యజమానికి తీర్పునే యిచ్చారు.

సంఘాలేర్పరచుకొనే హక్కు అందరితోపాటు ప్రభుత్వోద్యోగులకు కూడా ఉన్నప్పుడు ఆ హక్కు న్యాయంకోసం పోరాడటానికి కూడా వుండాలి. ప్రభుత్వోద్యోగులకు ఆ హక్కును తీసివేసి, కార్మికులకూ, ప్రభుత్వోద్యోగులకూ మధ్య, ప్రయివేటు పరిశ్రమలవారికీ, ప్రభుత్వరంగానికీ మధ్య విచక్షణ చూపడం భావ్యంగాదు.

సంప్రదింపులు, రాయబారాలు, ప్రదర్శనలు అన్నీ విఫలమైనప్పుడే ఏ సంఘంలోనైనా సాధారణంగా అధిక సంఖ్యాకులు సమ్మెకు పూనుకుంటారు. ఆ హక్కును నిరాకరించడం రాజ్యాంగానికి శ్రేయస్కరంగాదు; సమాజానికీ గాదు. అట్టి నిరాకరణవల్ల ప్రభుత్వోద్యోగులలో తీరని అసంతృప్తిజ్వాలలు రేలరేగుతాయేగాని దేశభక్తి ఉట్టిపడదు; క్రమశిక్షణ అభివృద్ధి చెందదు.

ఈ సందర్భంలో రాజ్యాంగ చట్ట మిచ్చిన ప్రాథమిక హక్కును పాట్నా హైకోర్టు భంగం కలించిందనే కాని చెప్తున్నాం.

మృత్యువును జయించే వృక్షి

సోవియట్ శాస్త్రజ్ఞుల యత్నం

న్యూయార్కు, జూలై 8

మానవుణ్ణి సాధ్యమైనంతవరకు మృత్యువువాతనుండి తప్పించడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు అనేకమైన పరిశోధనలు చేస్తున్నారని కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసరు డాక్టర్ జీన్‌హెల్లీ నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

హెల్లీ యిటీవలనే సోవియట్ రష్యా సందర్శించి వచ్చారు.

ఆమె యింకా ఈ క్రింది విషయాలు తెలియజేశారు. మరణకాలంలో మానవశరీరంలోపల్సే క్లిష్టమైన శారీరక మార్పుల్ని గూర్చి సోవియట్ శాస్త్రజ్ఞులు పెద్దఎత్తున, క్రమబద్ధమైన పరిశోధనలు గావిస్తున్నారు. చావు బ్రతుకుల మధ్యనున్న వ్యక్తికి తిరిగి జీవం పోయడం ఎలా అన్న సమస్యపై వారు పరిశోధనలు చేస్తున్నారు.

భౌతికశాస్త్ర దృష్టిలో ప్రతి విషయాన్నీ సోవియటు శాస్త్రజ్ఞులు తరచి తరచి చూస్తున్నారు. ఈ విషయమై సోవియటులోని శరీర శాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞులు తెరితెర శాస్త్రవేత్తలు సమన్వయాన్ని సల్పుతున్నారని ఆమె చెప్పారు.

డాక్టర్ హెల్లీ యింకా ఈక్రింది విషయాల్ని తెలియజేశారు:

మరణకాలంలో మానవుని శరీరంలోని వివిధ కణాలలోను, నరాలలోను ఎట్టి పరిణామాలు కలుగుతాయి అనే విషయాలపైన పరిశోధనలు సాగుతున్నాయి. మానవుడు తిరిగి జీవం పోసుకోడానికి గల అవకాశాల్ని గూర్చి కూడా సోవియట్ శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు.

ఈ సందర్భంలో డాక్టర్ హెల్లీ తాను స్వయంగాచూచిన ఒక ఉదంతాన్ని పేర్కొన్నారు. ఒకకుక్క. రక్తాన్నంతా తీసివేశారు. ఆ తర్వాత అది 5 నిమిషాలపాటు ప్రాణం లేకుండా పడివుంది. అటుపిమ్మట శాస్త్రజ్ఞులు ఆ కుక్కకుయరల జీవం పోశారు!

పాకిస్తాన్ అభివృద్ధి ప్రణాళికల్లో కోత

కరాచీ, జూలై 10

విదేశీ మారకంలో వచ్చిన కొరతవల్ల పాకిస్తాన్ తన అభివృద్ధి పథకాలకు కేటాయించిన డబ్బులో కొంత కోత పెట్టుకోవల్సి వస్తుందని, నేడిక్కడ అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ప్రపంచ మార్కెట్టులో ఏర్పడ్డ మాంద్యంకల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని ఈ వర్గాల వారంటున్నారు. ప్రధాన వినిమయ సరుకులదిగుమతుల్ని కూడా ఆపుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలో నోట్లముద్రణం ప్రమాదం ఎక్కువయే స్థితి వచ్చింది.

అల్లాబాద్ జిల్లాలో వర్షాలు లేక పంటలు నష్టం

అల్లాబాద్, జూలై 10

అల్లాబాద్ జిల్లాలో యింతవరకూ వర్షాలు పడలేదు. ప్రజలెంతో ఆందోళన చెందుతున్నారు.

కొన్నిచోట్ల సేద్య యోగ్యమైన భూమి ఎండిపోయి నెర్రలిచ్చింది. 'పచ్చటి' మొక్క అనేకే కనుపించడం లేదు.

తేలుకును. ఈ బాధలను తొలగించడానికి సమితివారు సర్వ ప్రయత్నాలూ చేశారు. కాంగ్రెసువారి ఆగడాలు పోలీసులను ప్రయోగించలేదు అని శ్రీ డాంగే అన్నారు.

కార్మికులలోనూ, కార్మికనాయకుల లోనూ ఐదం కనిపిస్తున్నదన్నారు. కార్మిక నాయకులు కొంత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే బాగుండిపోయేదన్నారు. కార్మికుల కోర్కెలను తక్షణమే తీర్చడంలో అప్రమత్తులై వుండాలని ఆయన సమితి కాన్సిలర్లను ఉద్బోధించారు.

ఇలాగ సమితి పాలనలో గడ్డురోజులు సుఖాంతంగా ముగిశాయి. కార్మిక, కార్పొరేషన్ సంబంధాలు మున్ముందు చాలా సామరస్యంగా వుండగలవన్న ఆశాభావం ఉభయుల్లోనూ ద్యోతకమవుతోంది. దీనికంతటికీ సమితి నాయకులైన శ్రీ డాంగే, ఎస్. ఎం. జోషీలు ప్రదర్శించినవిజ్ఞత, దూరదృష్టి కారణమని చెప్పక తప్పదు.

జూట్ పరిశ్రమ నిర్వహణ బాధ్యత

కేంద్రం స్వీకరించాలని జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు విజ్ఞప్తి

కార్మిక శ్రేయస్సాధనకోసం అన్ని కార్మిక సంఘాలమధ్య సంఘీభావం

కలకత్తా, జూలై 10

పశ్చిమ బెంగాలులోని జనపనార పరిశ్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం వహించాలని కోరుతూ భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసువారు ఇటీవల ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ పరిశ్రమ ప్రస్తుత నిర్వహణ పద్ధతి పరిశ్రమాభివృద్ధికీ, ప్రజల ప్రయోజనాలకుభంగకరంగావుందనీ, అందుకని దాని నిర్వహణ బాధ్యతను స్వీకరించే దృష్టితో కేంద్రప్రభుత్వం ఆ పరిశ్రమ వ్యవహారాన్ని సాకల్యంగా పరిశీలించాలనీ వారా మెమొరాండంలో కోరారు.

డాలర్లను ఆర్జించే పరిశ్రమల్లో కల్లా పెద్దది ఈజనపనార పరిశ్రమే. ఇందులో సుమారు మూడులక్షలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరుకాక ఇంకా అనేక వేలమంది ఈ పరిశ్రమ లమీద బ్రతుకుతున్నారు. జనపనారను పండించే రైతుకుటుంబాలు సుమారు ఇరవై లక్షల వరకు వున్నాయి.

ఈ పరిశ్రమ ఇంకా చాలా పెంపొందే అవకాశాలున్నాయి. ఇంకా అనేకమందికి దానివల్ల ఉద్యోగం లభిస్తుంది.

కాని ప్రస్తుత నిర్వాహకులు రాత్రిషిఫ్టునుకూడా పెట్టి పనిచేయిస్తున్నారు. కార్మికులపై పనిభారాన్ని పెంచారు. దీనివల్ల కొన్నిమిల్లులు మూతపడ్డాయి. చాలామంది కార్మికులను పనుల్లోంచి తొలగించారు. ఇలాగ ఈ పరిశ్రమను నమ్ముకొన్న వేలాది జనం కటకటలాడుతున్నారు.

ఇటీవల పశ్చిమ బెంగాలు ప్రభుత్వం జరిపించిన విచారణలో తేలిన లెక్కల ప్రకారం రాష్ట్రంలోని మొత్తం జనపనార మిల్లుల్లో సుమారు 12 మూతపడ్డాయి. ప్రతి మిల్లులోనూ దాదాపున మూడువేలమంది చొప్పున నిరుద్యోగులయ్యారు. ప్రస్తుతం మూతపడిన మిల్లులు 16.

ఈ పరిశ్రమలో 1949 నాటికి 3,01,047 మంది కార్మికులు పని చేస్తూవుండేవారు. 1955 నాటికి వీరి సంఖ్య 2,52,466 కి పడిపోయింది. ప్రస్తుతం ఈ పరిశ్రమలో 2,36,000 కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారు. భాయమైన కార్మికుల్లో నూటికి 30 మంది స్థానే బదిలీ కార్మికులను పెట్టారు. ఈ బదిలీ కార్మికులకు రోజు కూలీఅన్న మాట. 1949 – 55 మధ్యకాలంలో ఈ పరిశ్రమలో 10,746 మంది కార్మికులకాండ్రకు ఉద్వాసనచెప్పారు. వీరికి ఆరోగ్యం సరిగాలేదు కాబట్టి పనికి అనర్హులు అన్నారు. కాని పరిహారం మాత్రం ఏమీ ఇవ్వలేదు.

అదేకాలంలో పరిశ్రమలో 13 శాతం మగ్గాలను పెంచారు.

ఈ పరిశ్రమలో జీతాలు మరీ తక్కువ. నిపుణులేని కార్మికులకు నెలకు కనీసం 67.17 రూపాయలు సంపాదిస్తారు. అత్యున్నత నైపుణ్యాంశల నేతకాడు సంపాదించేది నెలకు 72 రూపాయలు మాత్రమే అదైనా 82.50 రూపాయల కరువుభత్యాన్నికూడా కలుపుకొంటే. కొన్ని కొన్ని మిల్లులు నాటాదార్లకు 40 శాతంకూడా లాభం పంచిపెడుతున్నాయి. అయినా కార్మికులకు జీతాలు ఇవ్వడంలేదు.

ఈ పరిశ్రమ నిర్వహించే పారిశ్రామిక వేత్తలు సంకుచిత దృష్టికీ, జాతీయ వ్యతిరేకతా భావానికీ బాగా చేయూతనిస్తారు. వారి స్వలాభం తప్ప పరిశ్రమ బాగోగులు కాని, జాతీయ ప్రయోజనాలు కాని వారికేమీ పట్టదు.

ఈ పరిశ్రమలో రకరకాల సరుకును ఉత్పత్తి చేస్తే దానికి విదేశాల్లోనేకాక స్వదేశంలోకూడా మంచి గిరాకీ వుంటుంది. చైనా, రష్యా తదితర తూర్పు దేశాలలో మంచి అంగడి ఏర్పడుతుంది. కాని ఏదో పాతకాలం నుంచి వస్తున్న భోరజీనితప్ప కొత్త పద్ధతులు లేవు. నిర్వాహకుల దృష్టి పారదర్శకం లేదు.

సరుకు నాణ్యాన్నికూడా నిర్వాహకులు కావాలని తిడ్డుతున్నట్లు ఆరోపణలున్నాయి.

ఏ మిల్లులోనూ కూడా ఫ్యాక్టరీ చట్టాన్ని, జీతాలబట్వాడా చట్టాన్ని, పరిహారం చట్టాన్ని ఖాతరు చేయడంలేదు.

పారిశ్రామిక వివాదాల చట్టం కింద తగాదాలేవీ రాకుండా వుండడంకోసం నిర్వాహకులు బదిలీ కార్మికుల సంఖ్యను పెంచుతున్నారు.

నిర్వాహకులు చేసే మోసాలకు అంతులేదు. వారు జనపనారను తక్కువేరుతో కొంటారు. ఈలోగా ధర పడిపోతేఎప్పుడూ దాన్ని మిల్లు ఖాతాలోకి బదలాయించి ఆ నష్టాన్ని మిల్లు నెత్తిన రుద్దుతున్నారు. ఇది పచ్చి మోసం.

నిర్వాహకులు తమపేర ఆస్తులు సంపాదించి ఖరీదు మాత్రం కంపెనీ పేరరాసి, వాటా బార్లనెత్తిన చేతులు పెడుతున్నారు. తప్పుడు లెక్కలు తయారుచేసి చూపిస్తున్నారు.

వీటన్నిటివల్లా పారిశ్రామిక సంబంధాలు ఈ పరిశ్రమలో పూర్తిగా దెబ్బతినిపోయాయి. కార్మిక సంఘాభివృద్ధి కుంటుపడుతున్నది. రేషనలైజేషన్ పేర నిరుద్యోగం పెరుగుతున్నది.

ఈ స్థితిలో మొన్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, హింద్ మజ్దూరుసభ, యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, అఖిల భారత ట్రేడుయూనియన్ కాంగ్రెసులకు సంబంధించిన జనపనార కార్మికసంఘ నాయకులు కలకత్తాలో సమావేశమయ్యారు. కార్మిక సంఘాలలో ఇలాంటి ఐక్యత 1936 తర్వాత తిరిగి నేడే కనిపించింది.

నాటి సమావేశానికి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకురాలు డాక్టరు మైత్రేయి బోసు అధ్యక్షత వహించారు. కార్మికులను రంపశోత పెడుతున్న నారమిల్లు యజమానులసంఘాన్ని కేంద్రం ప్రశంసిస్తున్నది. కనుక కార్మికులకు న్యాయం కలగాలంటే ఉద్యుడి కార్యాచరణ తప్ప వేరుమార్గం లేదని ఆమె ఉద్బోధించారు.

22 సంవత్సరాల తర్వాత కార్మికోద్యమంలో ఏర్పడిన ఈ ఐక్యతకు హర్షం తెలియచ్చారు కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ బంకిం ముఖర్జీ:

ఈ ఐక్యతవల్ల కార్మికుల కోర్కెలు సిద్ధించగలవనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు యునైటెడ్ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జతీన్ చక్రవర్తి.

జాతీయ ట్రేడుయూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ శాశిపాద ముఖర్జీ అన్ని సంఘాల కార్మికులు ప్రతిచోటలోనూ సమావేశం జరిపి ఈ ఐక్యతను కడకంటా పొడుకొల్పాలన్నారు.

అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్త బలీయమైన ఉద్యమాన్ని నిర్మించాలన్నారు.

ప్రభుత్వ విచారణ ముగిసేవరకూ ప్రస్తుత స్థితియథాతథంగా వుండాలని తీర్మానించారు.

ఈ విధంగా బెంగాలు జనపనార పరిశ్రమవిషయంలో కార్మికసంఘాల ముఖ్య భువనమైన ఐక్యత పొడుకొని యాజమాన్యాలకానికి ఆదర్శంగా నిలచింది.

డమాస్కస్, జూలై 10

ఇరాక్ – సిరియా సరిహద్దులను ఇరాక్ ప్రభుత్వం మూసివేసిందని తెలుస్తోంది.

టర్కీ ప్రభుత్వం సిరియా-టర్కీ సరిహద్దులను ఇంతకు ముందే మూసివేసిన సంగతి పాఠకులకు విదితమే.

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూలై 10

1958 ఏప్రిల్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరీక్షలలో ఈ క్రింది సంఖ్యలుగలవారు ఉత్తీర్ణులయ్యారు. ఐతే ఈ అభ్యర్థులంతా ఆగస్టు 4 నుంచి 8 వరకు జరిగే ఓరల్, మరియు ప్రాక్టికల్ టైప్ రైటింగ్ పరీక్షలకు హాజరుకావాలి.

ఇంగ్లీషు లోయర్ గ్రేడ్

బరంపురం: 8 9 10 14 15 20.

శ్రీకాకుళం: 33 39 43 47 52 56 57 63 67.

విశాఖపట్టం: 81 84 87 88 89 90 92 93 98 100 01 03 06 07 10 12 13 14 22 23 38 59 61 74 82 84 88 90 92 95 205 09 23 25 32 37 38 42 44 46 50 51 52 54 55 58 68 76 82 87 93 309 28 30 32 33 40 43 44 47 73 81 86 478 90 93 94.

విజయనగరం: 501 05 15 17 33 49 62 90 600 09 31-బి

కాకినాడ: 640 41 42 44 47 49 50 52 53 66 68 86 92 95 701 05 09 33 35 39 38 40 41 43 44 45 58 66 71 76 77 81 82 87 90 93 95 98 802 30 31 43 47 48 50 55 60 62 64 69 72 73 79 900 02 03 06 22 24 25 28 30 31 32 44 49 50 53 57 62 68 71 76 84 88 91 93 1007 27 30 34 37 38 65.

అనంతపురం: 1087 89 96 1110 12 18 19 20 21 23 26 29 30 33 34 38 41 54 61 63 64 66 69 73 74 76 77 79

రాజమండ్రి: 1253 68 66 1304 15 26 57 70 77 78 86 91 92 98 99 1421 34 35 36 40 44 45 78 89 1521 22 24 26 55 73 76 1608

ఏలూరు: 1632 38 41 42 45 72 74 78 84 701 03 05 12 20 22 25 30 31 91 834 35 36 38 45 49 53.

భీమవరం: 1891 92 93 95 96 97 99 904 11 17 18 23 24 32 33 34 36 46 53 54 57 59 64 70 71 88 95 96 2000 04 19 24 25 27 29 30 33 35 36 37 38 39 40 42 44 45 47 49 50 51 62 66 68 70 73 74 75 76 86 89 99 2100 101 03 07 08 17 24 27 29 43 62 68 81 82 85 86 93 2204 06 11 16 22 6556 66-ఎ.

బందరు: 2241 49 57 59 75 78 79 81 84 88 91 93 99 310 13 14 15 16 25 28 29 45 56 58 59 60 61 62 63 65 67 68 69 79 80 81 84 402 05 07 08 09 20 23 26 27 29 30 39 41 48 86 94 98 506 11 12 13 14 17 27 49 53 54 55 56 57 64 69 76 79 89 97 600 01 04 13 17 20 28 50 51 56 57

విజయవాడ: 2767 68 73 74 76 77 79 84 97 89 2800 09 11 56 63 64 65 71 74 76 77 89 91 93 95 98 99 2902 03 05 41 42 43 44 49 63 75 83 84 85 3006 07 09 34 37 45 50 52 66 83 86 88 91 93 94 95 3101 02 07 11 17 35 37 49 50 56 60 61 62 65 92 209 10 13 14 16 30 32 34 41 44.

బాపట్ల: 3943 44 48 51 58 64 65 66 74 93 4011 13 19 21 25 40 45 50 51 87 90 103 05 07 31 6598 613.

గుంటూరు: 4214 22 25 30 47 52 54 95 312 14 15 18 22 28 30 33 36 41 48 73 89 92 98 417 18 19 25 28 29 32 34 35 36 37 39 40 41 42 45 46 50 52 66 67 69 71 73 75 76 77 79 80 81 90 91 95 96 97 98 500 28 39 41 42 44 45 58 61 63 65 66 67 69 73 74 76 78 79 80 81 84 85 88 91 94 96 97 602 46 47 48 50 52 55 59 68 69 71 74 78 79 82 86 89 95 700 04 05 09 11 14 6629 6629 – A.

ఒంగోలు: 4965 90 5003 10 13

నెల్లూరు: 5085 87 47 48 50 54 58 60 63 64 66 83 87 88 102 09 12 28 49 52 56 57 60 63 64 65 67 71 74 93 94 99 201 202 03 04 07 12 13 18 20 23 30 35.

కర్నూలు: 5298 303 04 05 08 11 14 19 22 23 26 28 30 31 37 39 74 79 93 95 404 11 12 19 28 34 41 94 96 97 500 04 21 22 26 27 30 47 65 85 86 92.

అనంతపురం: 5740 42 43 44 52 57 74 79 91 800 01 03 04 11 19 26 27 29 30 55 64 72.

కడప: 5930 64 66 70 72 85 87 89 93 96 97 98 6022 36 43 44 46 47 54 55 56 57 59 652.

చిత్తూరు: 6094 96 99 6100 03 04 05 08 10 14 15 16 17 18 19 24 27 29 30 34 41 85 88 89 93 97 6202 03 04 07 14 15 42 45 49 51 58 61 62 64.

తిరుపతి: 6320 23 25 34 35 36 37 49 50 52 57 61 62 63 64 66 67 68 70 71 74 77 81 82 85 86 88 89 90 91 92 93 95 96 97 98 400 22

హైదరాబాద్: 6479 84 501.

ఇంగ్లీషు హయ్యర్ గ్రేడ్

బరంపురం, శ్రీకాకుళం: ఎవ్వరూ పాస్ కాలేదు.

విశాఖపట్టణం: 130 31 40 56 66 200 07 310

విజయనగరం: 566

కాకినాడ: 670 711 12 16 887 964 1049 61 6515

అమలాపురం: 1195

రాజమండ్రి: 1452 1530 91 1602

ఏలూరు: 1799 మాత్రమే.

భీమవరం: 1972 2022 2061 80 2201 38 39 6564

బందరు: 2260 64 66 541.

విజయవాడ: 2797 910 21 55. 93 3028 127 38 257.

బాపట్ల: 4068 77 79 84 85 167 68 84 99

గుంటూరు: 4218 355 83 503 10 16 17 53 4615 20 615 16 24 26.

ఒంగోలు: 6680.

నెల్లూరు: 5070 188 95 225 52.

కర్నూలు: 5945 50 53 57 402 71 518.

అనంతపురం: 5709 10 34 62 816 48 77 77-ఎ 78 909 6643 44 46-ఎ.

కడప: 5953 56 57 58 61 6009 03 07 11 12 18 39 40 68 71 72.

చిత్తూరు: 6157 59 64 70 71 75 20 54

తిరుపతి: 6353 407 10 14 18 27

హైదరాబాదు: 6474

రేడియో

ఆదివారం జూలై 13

విజయవాడ (857.1 మీటర్లలో)

ఉదయము: 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తి రంజని; 7-15 ఈమని శంకరశాస్త్రి: వీణ; 7-45 సంగీత శిక్షణ; 8-30 ఆకాశవాణి-సంస్కృత కార్యక్రమం దాశరథీ శతకం - కావ్యపఠనము; మధ్యాహ్నం: 1-0 ఎ ఐ ఆర్ వాద్యబృందము; 1-30 శ్రీ యస్ శ్రీ సంగీత్ - పల్లి కార్జున్ క్లార్నెట్; 2-0 సుగమసంగీత్; 2-20 ఆటవిడుపు (పిల్లలకు); సాయంత్రము: 6-15 గ్రామస్థులకు - 'అడవి మల్లెలు'; 7-15 గ్రామస్థులకు; 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-0 డి. పార్వతి; 8-45 శ్రీయస్ శ్రీ సంగీత్; 9-30 రసమయి; 9-45 వాద్యం - తిరువిళిమిళలై సోదరులు; 10-0 డి. పార్వతి; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ (405.4 మీటర్లలో)

ఉదయం: 8-30 'ఆకాశవాణి' - బాలే; 8-45 లలిత గాత్రసంగీతము; 10-20 గీతావళి; 10-30 కె. వరలక్ష్మి 11-0 భావగీతి: హిందూస్థానీ గాత్రం; మధ్యాహ్నం: 1-0 మరాటీలో కార్యక్రమము; 1-50 తెలుగున వార్తలు; 2-0 శ్రీ యస్ శ్రీ సంగీతము; సాయంత్రము: 6-15 విజయవాడలో బాలే; 7-15 విజయవాడలో బాలే; 7-30 భావగీతి: గాత్రం; 8-45 సుగమ సంగీత్; 9-30 రసమయి; 9-45 సుగమ సంగీతము; 10-0 కె. వరలక్ష్మి; 10-30 సమాప్తి.

మద్రాసు-బి (211.8 మీటర్లలో)

ఉదయం: 8-15 నిశ్శబ్ద కళ్ నాటిక (బలయోగము); 8-30 విజయవాడ బాలే; మధ్యాహ్నం: 1-40 గీతి కావ్యపఠనం; 2-0 వీణపై: విలయ విశ్వానుడు; 2-20 ఆటవిడుపు (పిల్లలకు); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, (వాణిజ్యం); 6-15 గ్రామస్థులకు - 'అడవి మల్లెలు'; 7-15 గ్రామస్థులకు; 7-30 సంధ్యా గానం; 7-45 సి. ఎస్. సరోజిని; 9-30 రసమయి; 9-45 మర్ల సూర్యనారాయణమూర్తి; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, జూలై 12

[మధ్యాహ్నం గం 1 వరకు]

బంగారం ధరలు

నిలువు బాడ్లు	రు 105	0 0
మూసా	104	8 0
నవరసు	72	8 0
కండి 100 తులములు	179	0 0
1 తులము	1	13 6

ధాన్యం ధరలు

24 పౌండ్లు (కొత్తది)	రు 28	0 0
కంకిపన్నాలు	26	0 0
12 పౌండ్లు	25	8 0
అక్కర్లు	25	4 0
తమలు	24	8 0
కొబ్బరిపుడి	24	8 0

బియ్యం ధరలు

24 పౌండ్లు (కొత్తది)	రు. 69	0 0
కంకిపన్నాలు	61	0 0
12 పౌండ్లు	59	0 0
అక్కర్లు	57	0 0
తమలు	56	8 0
కొబ్బరిపుడి	56	8 0

అపరాల ధరలు

పెసలు 240 పౌ	50	0 0
కందులు	47	0 0
పల్లిపప్పులు (మూగాడి)	66	0 0
పచ్చిపెసలు 280 పౌ	67	8 0
పచ్చిపెసలు (పెట్టిన)	65	0 0
శనగలు (శేరాలి)	45	0 0
,, (పంజాబు)	38	0 0
ధనియాలు (90పౌండులు)	24	0 0
ఉలవలు	42	0 0
అలసందలు	46	0 0
పంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె పల్లా	38	12 0
నల్లనువ్వులు	9	0 0
బెల్లం ,,	8-10-0	6 0 0
మిర్చి ,,	17-0-0	19 0
చింతపండు	2-4-0	2 6 0
,,	4-0-0	5 4 0
ఉప్పు బస్తాకు ,,		88 0 0
పేరుకున్న పప్పు 177 పౌ		
జగ్గయ్యపేట	66	0 0
కోడాడ	68	0 0
ఊరి మణుగు	16	14 0
,, కేజీ 160 పౌండులు	20	4 0
కొబ్బరికాయలు 1000	176	0 0
గుంటూరు 100	97	12 0
జీలో ఫార్వర్డు జూలై	90	8 0

'దేశాభ్యుదయానికి పారిశ్రామికశాంతి అవసరం'

అఖిలభారత తపాలా పనివారల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీరామమూర్తి ప్రసంగం

ఏలూరు, జూలై 10

"దేశాభ్యుదయానికి, కార్మిక సమస్యల పరిష్కారానికి పారిశ్రామిక శాంతి అవసరమని అఖిల భారత తపాలా పనివారల సంఘ (మూడవ తరగతి) ఉపాధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తిగారు ఏలూరు తపాలా పనివారల సంఘ (మూడవ తరగతి) వార్షికోత్సవ సభలో అన్నారు.

ఏలూరు తపాలా పనివారల సంఘం (మూడవ తరగతి), పి.అండ్ టి. రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం శ్రీ ఈదర వెంకట్రావుగారి స్కూలులో ఈనెల 6 వ తేదీ సాయంత్రం కాసనసభ్యులు శ్రీ యస్. కె. వి. కృష్ణావతారంగారి అధ్యక్షతన జరిగింది.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. రామారావుగారు ఆగస్టులో జరిగిన తపాలా పనివారల పోరాట విజయాన్ని సమీక్షించారు. పనివారలంతా సంఘ ఐక్యతను కాపాడుకొంటూ, క్రమానుగతంగా హక్కులు సంపాదించటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ కృష్ణావతారంగారు గతంలో తపాలా పనివారలు చేసిన పోరాటం "క్విట్ ఇండియా" పోరాట స్థాయిలో జరిగిందన్నారు.

అఖిలభారత తపాలా పనివారల సంఘ (మూడవతరగతి) ఉపాధ్యక్షులు శ్రీ కె. రామమూర్తిగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమం, జాతీయం, భారతదేశ అభ్యుదయం దృష్ట్యా మన సమస్యలను పరిశీలిస్తూ పరిష్కార మార్గాలు వెతకాలి.

మనవృత్తికి సంబంధించిన సమస్యలెన్నో వున్నప్పటికీ అవి తీవ్రరూపం ధరించి, సెత్తికొచ్చేవరకూ ప్రభుత్వం వుపేక్షించటం మంచిదా? మన సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపుతూ క్రమానుగతంగా మన కోర్కెలను, యిబ్బందులను తీర్చమంటున్నాము కాని మన ప్రభుత్వం మనసులోలను పెడచెవిని పెడుతూ వత్తిడి తెచ్చినపుడుమాత్రం తాత్కాలిక శాంతిని నెలకొల్పుతూంది. ఇది ఎక్కువ ప్రయోజనకారి కాదు. దేశంలో పారిశ్రామిక శాంతి యీనాడెంతో అవసరం. అందుకు తగిన వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించడంలేదు. పైగా ప్రతిబంధకాలనే తెచ్చి పెడుతూ వుంది. పనివారల ప్రవర్తనకు సంబంధించిన నియమాలను మార్చారు. రూల్సులో 4-ఎ, 4-బిలు ఏమిటి? మనం ప్రదర్శనలలో పాల్గొనకూడదని నిషేధం. మనం సమావేశమైనా, ఆందోళన చేసినా, బాడ్జీలు తగిలించుకున్నా, నినాదాలు యిచ్చినా ప్రదర్శన క్రిందనే వస్తుంది. ఇటువంటి నిషేధాలు పారిశ్రామిక శాంతికి తోడ్పడుతవా? కార్మిక సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకోవాలి.

రేవు కార్మికులపై తుపాకులు కాల్చినందుకుగాను అసమ్మతి సూచకంగా తపాలా పనివారలు మద్రాసులో ఒక గంట పని మానివేశారు. ఆ విషయాన్ని ముందుగానే అధికారులకు తెలియజేశారు. అందుకుగాను మామీద చర్య తీసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం వున్నది. కార్మిక తగాదాల్లో తుపాకులు కాల్చకూడదనే మా అభిప్రాయం. సమ్మె సందర్భంలో కార్మికులు దొంగ కూలీలను దిగుమతి చేస్తూవుండగా వుద్రేకపడ్డట్టు తెలుస్తూవుంది. ఓడరేవు ఆస్తి పాస్తులకు కార్మికులు లేమా నష్టం కలిగించలేదు. ఒకవేళ అన్నివేల కార్మికుల్లో ఎవరైనా తొందర పడ్డారను కుందాం. అయితే అందుకు సమాధానం తుపాకులు కాల్చటమా? ప్రాణాలకు విలువ లేదా? అఖిలభారత కార్మికులకోసం అందరినందుకు చర్య తీసుకుంటామని నోటీసులు యిచ్చారు. పారిశ్రామిక శాంతికి యిది మార్గమా? దేశాభ్యుదయానికి యిది మార్గమా?

మన పి. అండ్ టి. యూనియన్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆక్టు క్రింద రిజిస్టరుచేయబడింది. కాని భారత ప్రభుత్వం తయారుచేసిన పారిశ్రామిక వివాదాల చట్టం మనకు వర్తించదట. మనతగాదాలు పరిష్కరించుకోవడానికి ఇక యంత్రాంగం ఏది? మన సమస్యలను, యిబ్బందులను ఎలా తీర్చుకోవాలి? మంత్రి తర్కంవంకతో మన వివాదాన్ని తీసికొని వెళతాం. ఆ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఏం చేయాలి? ఈ పరిస్థితి పారిశ్రామిక శాంతికి దోహదమిస్తుందా?

"మనం రెండు లక్షలున్నర సంఖ్యలో వున్నాం. ఇతరులలో మనం పోటీకి వెళ్ళటంలేదు. మన డిపార్టుమెంటు ఆదాయం దృష్ట్యా మన యిబ్బందులను తీర్చకుండాం. జనరల్ బడ్జెట్ నుంచి పి. అండ్ టి. బడ్జెటు వేరుచేసి చూపమనాలి. పి. అండ్ టి. బోర్డు ప్రత్యేకంగా వుండి డబ్బుమీద అధికారం కలిగి వుండాలి. ఆ బోర్డులో కార్మికులకు ప్రాతినిధ్యంకూడా వుండాలి. ఆనాడే మనపరిస్థితి కొంతవరకైనా బాగుపడుతుంది.

పంచవర్ష ప్రణాళికలను భారత కార్మికవర్గం ఆమోదించింది. మనమూ ఆమోదించాము. ప్రణాళికల విజయమే దేశాభ్యుదయానికి అవసరం. కాని కొందరు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. పన్నులు ఎగవేసి ప్రజలకు నష్టం తెస్తున్నారు. ఇటువంటి చర్యలను మనం వ్యతిరేకించాలని" శ్రీరామమూర్తిగారు అన్నారు

శ్రీ యస్. కె. వి కృష్ణావతారం (యమ్. యల్. ఎ) సంఘాధ్యక్షులుగానూ, శ్రీ హెచ్. రామారావు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ వి. విరత్నేశ్వరరావు కార్యదర్శిగానూ, శ్రీ వి. రాధాకృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగానూ, శ్రీ వి. వి. రాజు కోశాధికారిగానూ, శ్రీ జి రామమూర్తిగారు రాష్ట్ర కౌన్సిలరుగానూ ఎన్నుకోబడ్డారు.

వాచ్ అండ్ వార్డు వారి దురంతాలు

కొత్తగూడెం గనుల ప్రాంతంలో

కొత్తగూడెం, జూలై 10

సింగరేణి కాలరీస్ కంపెనీ యాజమాన్యంలోనున్న వాచ్ అండ్ వార్డు వారి దురంతాలు రోజురోజుకు మితిమీరిపోతున్నవి. జూన్ 26 వ తేదీ ఉదయం మల్లెల పోశం అనే పక్కపాపు కార్మికునిపై, దంతె పలుగులు చేసి అమ్మినాడనే నేరం మోపి, గోవిందు, భోజరాజు, తాప అనే ఇన స్పెక్టర్లు తీవ్రంగా కొట్టారు. తనకు ఏమీ తెలియదని మల్లెల పోశం ఎంత చెప్పినా వినిపించుకోలేదు. రజా అలి కొన్నాడని అతన్ని, లాల్ మహ్మద్ అనే అతన్ని కూడా కొట్టారు. ఈసంఘటన కార్మికులలో తీవ్రమైన ఆందోళన కలిగించింది.

ఇంతకు పూర్వం తాప ఇన్ స్పెక్టరు తప్పుత్రాగి, వాచ్ అండ్ వార్డులో పనిచేస్తున్న వాచ్ మెన్‌ను కొట్టారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఈ విషయం కంపెనీ జనరల్ మేనేజరు దృష్టికి తీసుకొనివచ్చింది.

ఇలాగే వాచ్ అండ్ వార్డు వారి దురంతాలు కొనసాగితే గనుల ప్రాంతంలో అశాంతి ప్రబలే ప్రమాదముంది.

గూడూరు యువజన సంఘ ఆధ్వర్యాన సభ

గూడూరు, జూలై 10

గూడూరు పట్టణంలో ఈ నెల 7 వ తేదీ రాత్రి స్థానిక యువజన సంఘ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ వి. వేణుగోపాలరావు గారు అధ్యక్షత వహించారు. సభకు అయిదువేల మంది ప్రజలు హాజరైనారు

శ్రీ పి. సి. రెడ్డిగారు యువజన సంఘ ఆశయాలను గురించి ఉపన్యసించారు. సభానంతరం పాలకొల్లు బాల, బాలికలు పూర్ణమ్మ పల్నాటి యుద్ధం బుర్రకథలు చెప్పారు.

మునిసిపల్ కార్మికులకు కనీసజీతం రు. 30లు ఉండాలి

రాష్ట్రమునిసిపల్ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం అభ్యర్థన

విజయవాడ, జూలై 10

రాష్ట్రంలోని మునిసిపల్, పంచాయితీ బోర్డు కార్మికులకు కనీసవేతనం నెలకు రు. 30 లకు తగ్గకుండా పెంచాలని ప్రభుత్వాన్ని, స్థానిక సంస్థలను కోరుతూ ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్, లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

కేరళ రాష్ట్రంలో స్థానిక సంస్థల, పంచాయితీల కార్మికులకు జీతం, కరువు భత్యం కలిపి రు. 62 లు ఇస్తూంటే మన రాష్ట్రంలో జీతం, కరువు భత్యం కలిపి రు. 39 లు మాత్రమే ఇస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ సమావేశం జూలై 5, 6 తేదీలలో విజయవాడ పూర్ణానందంపేట యూనియన్ ఆఫీసులో జరిగింది యూనియన్ అధ్యక్షులు శ్రీ రాతు నాగయ్య, ఉపాధ్యక్షులు శ్రీ తుపాకుల సింహాచలంగార్లు సమావేశంలో పాల్గొన్నారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ చక్రయ్య చెట్టియార్ అశాల మరణంపట్ల సానుభూతి వెల్లడించారు.

రాష్ట్రప్రభుత్వ పనివారల కోర్కెలపై ప్రభుత్వ మనుసరించే విధానాలను ఖండిస్తూ, న్యాయమైన కోర్కెలకొరకు వారు సాగించే పోరాటం యెడ సానుభూతి ప్రకటించారు. వారు జరిపే పోరాటానికి సర్వవిధాల తోడ్పడాలని తీర్మానించారు.

మునిసిపాలిటీ, పంచాయితీబోర్డు కార్మికుల కోర్కెలు కూడా ప్రభుత్వ పనివారల కోర్కెలకు సరితూగుతున్నందున తమ కోర్కెలనుకూడా ప్రభుత్వ పనివారు బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర యూనియన్ తరపున అగ్రనాయకుడు కార్యదర్శి శ్రీ లూరాన్ సీతారామయ్యగారు జూలై 6 వ తేదీన ఇక్కడ ప్రభుత్వ పనివారల సదస్సులో పాల్గొని యీ సంగతులన్నిటిని అందజేశారు.

మునిసిపాలిటీలలోను, పంచాయితీ బోర్డులలోను అన్నితరగతుల కార్మికులకు రు 6/- అదనపు కరువు భత్యం తప్పనిసరిగా 1956 ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలు జరిపేట్లు ప్రభుత్వం ఉత్తర్వు వెంటనే పంపాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఇప్పుడు దాదాపు అన్ని పట్టణాలలోను 25 నుండి 50 వంతులకరకు జనాభా పెరిగి, పట్టణ వైశాల్యాలు పెరిగాయని, అందుచే పట్టణ పరిశుభ్రతను కాపాడటానికి జనాభాను ఆధారంగా తీసుకొని సిబ్బందిని వెంటనే పెంచాలని కోరారు.

స్థానిక సంస్థల, లోకల్ బోర్డులలో పనిచేసే సిబ్బందిని ఖాయపు సిబ్బందిగా గుర్తించి అన్ని సౌకర్యాలు కలుగచేయాలని కోరారు.

ప్రభుత్వం మునిసిపల్ కార్మికులకు చట్ట ప్రకారం వారాంతపు సెలవును వాస్తవంగా అమలుచేయదలచుకుంటే, తాము లేబరుకోర్టు తీర్పుకు అదనంగా విధించిన హేతుబద్ధమైన మరతులను ఉపసంహరించుకొని ఇతరచోట్ల 'అఫ్'లు యిచ్చేపద్ధతిలో వారాంతపు సెలవు అమలుచేస్తున్నట్లే అదనపు సిబ్బందిని చేసుకుండ్వారా కానిటరీ సిబ్బందికి కూడా వారాంతపు పూర్తి సెలవును అమలుచేయడానికి పూనుకోవాలని కోరారు. కార్మికుల యీ న్యాయమైన కోర్కెను అన్ని స్థానికసంస్థలు బలపరచి కాన్సిళ్ళలో తీర్మానాలు చేసి వారాంతపు సెలవును ఖచ్చితంగా అమలుజరిగే విధంగా ప్రభుత్వం వెంటనే తీసుకురావలసిందని అన్ని స్థానిక సంస్థలను కోరుతూ తీర్మానించారు.

చట్టప్రకారం ఆదివారంనాడు జీతంమీద సెలవు ఇవ్వాలి

ప్రదేశ్ మైకాకార్మిక మహాసభ విజ్ఞప్తి

గూడూరు, జూలై 10

కనీస వేతనాలచట్టం ప్రకారం వారంలో అయిదురోజులు పనిచేస్తే ఒకరోజు (ఆదివారం) జీతంమీద సెలవు కట్టివ్వాలని ఆంధ్రప్రదేశ్ మూడవ మైకా కార్మిక మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా కలిచేడు మైనింగ్ కేంద్రంలో జూలై 6 వ తేదీ యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. సి. రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. 20 మైకా గనులనుంచి 180 మంది ప్రతినిధులు 42 మంది సౌహార్ద్రప్రతినిధులు హాజరైనారు. ఇందులో 50 మంది స్త్రీలు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్యగారు గత మహాసభనుంచి యీ ప్పటివరకు యూనియన్ సాధించిన పోరాటాలు, సాధించిన విజయాలను గురించి రిపోర్టుయిచ్చారు. అందులోని ముఖ్య విషయాలు ఇవి: 12 మైకాలలో కలిచేడు కేంద్రంలో యజమానులు అక్రమంగా నిలిపిన 160 మంది కార్మికులను పనిలో పెట్టించారు. ఇంతేగాకుండా మైనింగ్ చట్టం ప్రకారం కళ్యాణరామ, సీతారామ, మైకాగనులలో సెలవురోజులకుగాను 860 మందికి మూడు రు. 9 వేల రూపాయలవరకు ఇప్పించారు. ప్రసూతి సౌకర్యాల చట్ట ప్రకారం 20 మంది స్త్రీలకు రు. 600 లు రేమన్ ఎఫెక్టువల్ క్రింద 200 మందికి 12 వేల రూపాయలు, కనీస వేతనాల చట్ట ప్రకారం నిలబడిపోయిన కూలి వేతనాలు 240 మందికి 27 వేల రూపాయలు, "పేమెంట్ ఆఫ్ వేజెస్" క్రింద, నష్టపరిహారాల చట్టం క్రింద 80 మందికి రావలసిన 3 వేల రూపాయలు, పైగా వెంత్రాలే కాకుండా సిలికాసిస్ జబ్బు ఏర్పడిన 6 గురికి 8500 రూపాయలు ఇప్పడానికి కృష్ణా మైనింగ్ కంపెనీవారు ముందుకు వస్తున్నారు. ఈ ప్రకారం సంఘ ఆందోళన ఫలితంగా 850 మంది కార్మికులకు మూడు 60 వేల రూపాయలవరకు లభించాయని కార్యదర్శి తెలియజేశారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ చక్రయ్యచెట్టియార్ గారి మృతికి, సిలికాసిస్ జబ్బుతో చనిపోయిన పల్లిమిట్ట గని కార్మికులకు సంతాప సూచకంగా 2 నిమిషాలపాటు ప్రతినిధులు మౌనం పాటించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

యూనియన్ కార్యవర్గం 21 మందితో ఏర్పడింది. శ్రీ పి. సి. రెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ సి. సి. సుబ్బయ్యగారు ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికైనారు.

ఈ సందర్భంలో కలిచేడు మైనింగ్ కేంద్రంలో శ్రీ పి. సి. రెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. డాక్టర్ రాజబహద్దూర్ గౌడ్ (యం.పి.)గారు ఉపన్యసిస్తూ ఇటీవల కార్మికసంఘం ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు చేసిన నిర్ణయాల ప్రకారం అవార్డు చట్టాలను సక్రమంగా అమలు జరుపుతున్నట్లు లేదన్నారు. మైకా గనులలో రాజీ అవార్డు, కార్మిక చట్టాలను కొంతమంది యజమానులు సక్రమంగా అమలు జరపనందున కార్మికులు యిబ్బందిపడుతున్నారు. ఈ విషయంలో రీజినల్ కమిషనర్, కన్సీలియేషన్ ఆఫీసరు శ్రద్ధ వహించి కార్మికులకు న్యాయం కలిగించాలని కోరారు.

జిల్లా కార్మిక నాయకులు శ్రీ పరుచూరి రామకోటయ్యగారు మాట్లాడుతూ వెనుకబడివున్న మైకా కార్మికులలోకూడా సంఘచైతన్యం, పోరాటశక్తి ప్రారంభమైందన్నారు. సీతారాంగనిలో అక్రమంగా నిలిపిన కార్మికులను, కార్మికుల ఐక్యతవల్ల మరలపనిలో ప్రవేశింపజేశారన్నారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్యగారు మాట్లాడుతూ కార్మికులలో ఏర్పడుతున్న సంఘ చైతన్యంచూచి కొంతమంది యజమానులు భయపడుతున్నారని, మార్పులకు అనుగుణ్యంగా యజమానులుకూడ పాతపద్ధతులు మార్చుకొని యిద్దరిమధ్య ఐక్యత సాధించడం మైకా పరిశ్రమకు అవసరమని తెలియజేశారు.

ప్రభుత్వం కార్మికులకు కలిగించిన కనీస సౌకర్యాలను ఆచరణలో పెట్టమని కోరితే కొంతమంది యజమానులు భయపడడంలో అర్థం లేదన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ మైకా మైనింగ్ వెల్ఫేర్ కమిటీలవల్ల కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కలుగడం లేదన్నారు. కనీసం మైనింగ్ ప్రాంతంలో మంచినీళ్ళ వసతి ఏర్పాటుచేయమని కోరారు.

సభానంతరం పాలకొల్లు బాల బాలికలు పూర్ణమ్మ కథ, పల్నాటి యుద్ధం బుర్రకథలు చెప్పారు. మూడు వేల మంది ప్రజలు హాజరైనారు.

షక్కర్ నగర్‌లో 32 దుక్కుల వాన

షక్కర్‌నగర్, జూలై 6

షక్కర్‌నగర్‌లో ఈనెల 4 వ తేదీ మధ్యాహ్నం 2½ నుండి 36 గంటలలో 32 దుక్కుల వర్షం కురిసింది.

వర్షం మధ్యలో వెనుగాలివీచింది. షక్కర్‌నగర్ కాలనీలో 100 గుడిసెలు, నరసాపూరులో 50 గుడిసెలు, పాండుఫారంలో 40 గుడిసెలు కొట్టుకుపోయాయి. ఇతరచోట్లకూడ గుడిసెలు అనేకం కూలిపోయాయి.

ఒక ముసలమ్మ, చిన్నపిల్లలు ప్రవాహంలో కొట్టుకొనిపోతుండగా కార్మికులు వారిని రక్షించారు.

పంచదార ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు వరదబాధితులకు వసతి చూపించారు. తగుసహాయం చేస్తామనికూడ వాగ్దానం చేశారు.

అగ్నిబాధితులకు సినీనటుల సహాయం

వెంకటగిరి, జూలై 10

నెల్లూరుజిల్లా వెంకటగిరి అగ్నిబాధితుల సహాయార్థం ప్రఖ్యాత సంగీత దర్శకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుగారి ఆధ్వర్యాన "అన్నా చెల్లెలు" అను నాటకం ప్రదర్శింపబడింది.

వెంకటగిరి ప్రోగ్రెసివ్ ఆర్ట్స్ థియేటర్, వెంకటగిరి ఆర్ట్స్ థియేటర్ వారు కలసి ఈ నాటకాన్ని ప్రదర్శించారు.

నారాయణపురంలో యువజనసంఘ స్థాపన

నారాయణపురం, జూలై 10

హుజూరునగరం తాలూకా నారాయణపురంలో నలభైమంది యువకులు సమావేశమై "యువజన ఫెడరేషన్" స్థాపించారు.

ఫెడరేషన్ ఆశయాలను శ్రీ బూర గోపాలం, డాక్టరు టి. విశ్వనాథంగార్లు వివరించారు.

తరువాత డాక్టరు టి. విశ్వనాథం గారు అధ్యక్షులుగా, శ్రీ తెంగెళ్ళపల్లి వెంకటు సత్యనారాయణగారు కార్యదర్శిగా ఎన్నికైనారు.

దారి దోపిడీ గాండ్రు ఇరువురి పట్టివేత

కడప, జూలై 10

కడప నుండి టక్కోలి - లింగంపల్లెలకు వెళ్ళే కొండదారులలోవుండి చాలాకాలంగా ప్రజలను దోచుకొంటున్న ఇరువురు దొంగలను పట్టుకొని, తదితర గ్రామస్తులు ఈ నెల 5 వ తేదీన పట్టుకొని కడప పోలీసులకు స్వాధీనపరచారు.

The *de luxe* photo-album brings to you the permanent gigantic agricultural exhibition, the diversity and wealth of the sources of agricultural production in the Soviet Union, the resourcefulness, energy and knowledge that is widely applied in utilising the gifts of Nature.

Price: Rs. 2.50 Postage Extra

Available with:

Visalaandhra Publishing House, Vijayawada.
People's Book House, Hyderabad.



అది సహజమే, తెల్ల శిరోజములు మీ రూపును కళంకపర్చును కాని మీరు నిరాశజెంద నక్కర్లేదు. లక్షలాది జనుల వలె, లోమ వాడి వడుచుదనంగాను సొగసుగాను వుండండి.

లోమ

వెంట్రుకలను సహజంగా నలుపుచేయు జగత్ప్రసిద్ధమైనది.

హోల్ సేలింగు:
ఎమ్. ఎమ్. ఖంభట్టా అహమదాబాద్ 1.
సేలింగు, పి. నరోత్తమ్ అండ్ కం.,
బొంబాయి 2 Tel 30575

ఏజంట్లు. విజయ మెడికల్ సర్వీసెస్, విజయవాడ - విజయనగరం

ప్రపంచం రెండు శత్రుశిబిరాలుకారాదు

నాసర్, టిటో సంయుక్త ప్రకటన

పూనా, జూలై 10

ప్రస్తుతమున్న యుద్ధాన్ని, అయిదు పోటీని అంతమొందించటానికి, ప్రపంచం రెండు శత్రు శిబిరాలుకాకుండా నివారించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో, వైస్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌లు నేడు జారీచేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

విదేశీ పెత్తనాన్ని, కొన్ని దేశాలు ఇతరదేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవటాన్ని ఈ ప్రకటనలో ఖండించారు. ఒక దేశం మరొకదేశంపై ఒత్తిడి తేవటం, బలప్రయోగం సాగించటం లేదా బల ప్రయోగం సాగిస్తానని బెదిరించటం మున్నగువాటిని ఈ ప్రకటనలో నిరసించారు.

అణ్వస్త్ర పాటవపరీక్షలు, అణ్వస్త్రాల ఉత్పత్తి వెంటనే అవుదేయాలనీ, శిశుభాగ్యరక్షణ జరపాలనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలను, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకోవాలని టిటో, నాసర్‌లు నిర్ణయించారు.

ప్రపంచశాంతిని సుస్థిర మొనర్చేందుకు, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకు సంబంధించిన విషయాలపై ఉభయదేశాల ప్రభుత్వాలు ఇకముందు అప్పుడప్పుడు చర్చలు జరుపుకుంటూండాలని వారిద్దరూ అంగీకరించారు.

మూడు బ్రిటిష్ బాంబర్ల కూల్చివేత

కైరో, జూలై 10

ఏడెన్ - యెమెన్ సరిహద్దు ప్రాంతంలో మూడు బ్రిటిష్ బాంబర్లను తాము కూలగొట్టామని కైరోలోని యెమెన్ రాష్ట్ర కార్యాలయం వారు ఈవేళ ప్రకటించారు.

లహేజ్ సుల్తాన్ తొలగింపు

బ్రిటిషు ప్రభుత్వ నిర్ణయం

లండన్, జూలై 10

లహేజ్ సుల్తాన్ గుర్తింపును రద్దు చేయాలని బ్రిటిషు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని బ్రిటిషు కలుసు మంత్రి అలన్ లెన్నాక్స్ చాయిడ్ నేడిక్కడ ప్రకటించారు.

పశ్చిమ ఏడెన్ రక్షిత ప్రాంతంలోని సంస్థానాలన్నింటిలోకి లహేజ్ సంస్థానం పెద్దది.

బ్రిటిషు ప్రభుత్వపు ఆదేశాలను లహేజ్ సుల్తాన్ అలీ సరిగా పాటించటంలేదనీ, లహేజ్ సంస్థానంలోని జిహ్ఫీ సోదరుల చర్యలను అరికట్టటంలో ఏడెన్ కవర్నరుకు సుల్తాన్ అలీ చేయూతనివ్వటంలేదనీ బ్రిటిషు కలుసు మంత్రి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటిషు వారి అధీనంలోగల ఏడెన్‌లో దాదాపు 20 మందికిపైగా సుల్తాన్‌లు కలరు. వీరంతా బ్రిటిషు ప్రభుత్వానికి లోబడి పాలించతలపెన వారు.

చేతి పరిశ్రమల శిక్షణ కేంద్రం

హైద్రాబాద్‌లో రాష్ట్రపతిచే ప్రారంభం

హైద్రాబాద్, జూలై 9

ప్రాచీన చేతిపరిశ్రమల గురించి పరిశోధన జరిపి ఆనాటి పద్ధతులను, పనిముట్లను బాగే విధానం అధ్యయనం చేయడం చాలా ఉపయోగకరమని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ ఆంధ్ర మహిళా సభవారి ప్రాంతీయ చేతిపరిశ్రమ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తూ అన్నారు. మద్రాసు, మైసూరు, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌ల నుండి వచ్చిన స్త్రీలకు ఈ శిబిరంలో సంవత్సరం పాటు శిక్షణ యిస్తారు.

అఖిలభారత చేతిపరిశ్రమలబోర్డు సహకారంతో ఆంధ్ర మహిళాసభ వారు ఈ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తారు.

బెల్గాం, జూలై 10

గత మూడు రోజులుగా భారీ వర్షాలు పడిన పలితంగా కృష్ణ, మూలప్రభ, హిరణ్యాక్షి నదులు పొంగుతున్నాయి.

బెల్గాం - ధార్వార్, బెల్గాం - కార్వార్‌ల మధ్య రోడ్డు రవాణా నిలిచి పోయింది.

కొన్నిచోట్ల నది తంతెనలపైన 5 అడుగుల నీరు ప్రవహిస్తోంది.

చిట్ పెండరు నోటీసు

నాగార్జునసాగర్ డామ్

ఈ క్రింది పనికిగాను బిడ్డింగ్సు అండ్ రోడ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే తి 25-7-58 సాయంత్రము 4 గంటలవరకు డామ్‌సైట్ వద్ద, పడిగట్టున విజయపురి హెడ్ (పోస్టు) పల్నాడు తాలూకా, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ అనే అడ్రస్‌లోనున్న వారిఆఫీసులో పిల్లింపెండర్లు తీసుకోబడును. అదేరోజు గం 4-10 లకు పెండర్లు తెరవబడును.

పెండరు ఫారములు తదితర వివరాలు మెంట్లు వైవారీగా తి 10-7-58 నుండి 19-7-58 వరకు ఆఫీసు పనివేళల్లో పని దినాలలో పొందవచ్చును,

పనిపేరు: పిలారు కాలనీవద్ద డిస్ట్రిబ్యూటరీలు, స్ట్రక్చర్లు మరియు సర్ఫేస్ డ్రెయిన్స్ అండ్ డెట్రిటస్ ఛాంబర్ మరియు సెప్టిక్ టాంక్ నిర్మించుట: ఎర్నెస్టు డిపాజిట్ రు. 750/- పని పూర్తి కావలసిన కాలపరిమితి 8 మాసములు. ఫారం అనే కంట్రాక్టు. లంప్‌సమ్.

వెలువడింది:

భారత కమ్యూనిస్టుపార్టీ నిజంధనావళి

1958 ఏప్రిజులో మానంలో అమృతసర్‌నందు జరిగిన ప్రత్యేక మహాసభలో రూపొందించబడిన విధానావళి.

పే: 40 నయా పైసలు పోస్టేజి అదనం

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

పీపుల్సు బుక్ హౌస్, హైద్రాబాద్.

బొంబాయిలో కుంభవృష్టి

9 గంటలలో పది దుక్కుల వాన

బొంబాయి, జూలై 10

బొంబాయిలో ఈవేళ ఉదయం 8-30 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల మధ్య కాలంలో పది దుక్కుల పైచిలుకు వాన పడింది. 7 ఇళ్లు కూలిపోయాయి. అరుగురు గాయపడ్డారు. 70 కుటుంబాలవారు నిరాశ్రయులై పోయారు.

ఒక సమయంలో గంటకు పది దుక్కుల ఉధృతితో కుంభవృష్టి కురిసింది. రాకపోకలన్నీ పూర్తిగా స్తంభించి పోయాయి.

లేపుకూడా బొంబాయిలో ముసురు తప్పదనీ, భారీవర్షం పడే సూచన వున్నదనీ వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

రత్నాబ్‌లో 24 దుక్కుల వాన

బొంబాయికి 36 మైళ్ళదూరంలో గల కల్యాణ్‌లో గత 36 గంటలలోను 24 దుక్కుల వానపడినట్లు వార్తలు తెల్పుతున్నాయి.

బొంబాయి కార్పొరేషన్‌లో నాగీ సమస్య

సమతి సభ్యుల మధ్య వాగ్వివాదం

బొంబాయి, జూలై 10

హంగరీ మాజీప్రధాని ఇమ్రీనాగీ ఉరితీతపై బొంబాయి కార్పొరేషన్‌లోని మహారాష్ట్ర సమితి సభ్యుల మధ్య తీవ్రమైన వాగ్యుద్ధం జరిగింది. నాగీ ఉరితీతను ఖండిస్తూ కాంగ్రెస్ సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించే నిమిత్తం బొంబాయి కార్పొరేషన్ ఈవేళ సమావేశమైంది.

మేయరు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్ నేడు బల్గేరియాకు పయనమై వెళ్లుతున్నందున ఈ సమావేశానికి హాజరు కాలేక పోయారు. అందుచేత మాజీ మేయరు శ్రీ ఎస్. వి. దోంధే సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశం ప్రారంభం కాగానే సమితి సభ్యుడు శ్రీ అప్పా పెంట్సే లేచి నిలబడి, నాగీ ఉరితీత సమస్య కార్పొరేషన్‌కు సంబంధించినదికాదు కనుక, ఈ తీర్మానంపై చర్చ సక్రమంకాదని అధ్యంతరం తెలిపారు. ఈ అధ్యంతరాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. ఎస్. ధూమే, కాంగ్రెస్ జనతా పరిషత్ సభ్యుడు శ్రీసదా శర్దే, పెజెంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ సభ్యుడు శ్రీ పి. టి. బొరాడే గారలు బలపర్చారు. పోతే, సమితిలో అంతర్భాగమైన ప్రజా సోషలిస్టులు మాత్రం ఈ తీర్మానంపై చర్చ సక్రమమేనని గట్టిగా వాదించారు.

ఈవాదవివాదాలతో గంటసేపు గడిచింది. అధ్యక్షుడు శ్రీ దోంధే తీర్మానం సక్రమమైన దంటూ రూలింగ్ యిచ్చారు.

అయితే ఈ అంశానికి కేటాయించిన కాలం అప్పటికే పూర్తి కావటంతో, తీనిపై చర్చను కాలనిర్ణయం లేకుండా వాయిదా వేశారు.

సంయుక్త మహారాష్ట్ర సమితిలోని వివిధ రాజకీయ పక్షాల్లో నాగీ ఉరితీతపై ఏకాభిప్రాయం కుదరనందున, ఈ సమస్యపై సమితి సభ్యులు తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు చేసుకోవచ్చునని సమితి మున్సిపల్ పక్షం నిన్న నిర్ణయించింది.

కార్పొరేషన్ సమావేశంలో ఒక వైపున ఈ తీర్మానంపై చర్చలు జరుగుతుండగా, కార్పొరేషన్ హాలు వెలుపల 200 మంది ప్రజాసోషలిస్టులు చేరి, "కమ్యూనిస్టు సామ్రాజ్యవాదం నశించాలి" "ఇమ్రీనాగీ వర్ధిల్లాలి" అంటూ అరిచారు. అటు తర్వాత ఈ ప్రదర్శకులు సోవియట్ కాన్సులేట్‌కు వెళ్లి, అక్కడకూడా తమ అసమ్మతి తెలిపారు.

ఫ్రాన్స్‌లో పత్తి పరిశ్రమ అమెరికా ఆర్థిక మాంద్యం వల్ల మూతపడే అవకాశముందని వార్తలు.

• • •

పెకింగ్‌లోని పదిలేల అద్దెఇళ్లను చైనా ప్రభుత్వం గత పదిరోజుల లోను జాతీయం చేసింది.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో సుందరయ్యగారి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

గానాకాక యావదాంధ్రకు ఉత్తమోత్తమమైనదని ప్రభుత్వం అనుకుంటోంది. ఈవిషయంలో శాసనసభ్యులు ఎట్టి అభిప్రాయాన్ని బహిరంగపరచలేదని చారి అభిప్రాయం. విస్తృత అంతా తమ గుత్తసొమ్ము అనుకుంటే ఈ అక్కసు సంతృప్తి పోరాడి స్వీకరరూలింగ్‌ను బాహాటంగా ధిక్కరించడానికి దారితీసింది. తమ సంఖ్యాబలాన్ని ఉపయోగించుకొని శాసనసభ ఎజెండాలో ఉన్న భూముల స్వాధీనం బిల్లును ఉపసంహరించడానికి దారితీసింది. ఆ విధంగా శాసనసభపట్ల ప్రభుత్వానికి ఉన్న అగౌరవ భావం మరో సారిచక్కగా తేలింది."

యూనివర్సిటీలకు స్వయం పరిపాలనాధికారం

శాసనసభా కార్యకలాపాల సమీక్షపై పత్రికా విలేఖరులడిగిన ప్రశ్నలకు శ్రీ సుందరయ్యగారు జవాబు యిస్తూ యూనివర్సిటీలకు రోజువారీ విషయాల్లో పూర్తిస్వయం పరిపాలనాధికారంవుండాలనీ, సాధారణ సూత్రాలను మాత్రమే ప్రభుత్వం నిర్ణయించాలనీ శ్రీ సుందరయ్యగారు అన్నారు.

దేశంలోని రాజకీయాభిప్రాయాలు యూనివర్సిటీలలో ప్రతిబింబించాలని మీరు కోరుకుంటారా? అని అడిగిన ప్రశ్నకు, ప్రజాభిప్రాయంఅనిభంగా వ్యక్తమైతే అందుకు తాము సుముఖులమేనని అన్నారు.

యూనివర్సిటీలలో రాజకీయాలను ప్రవేశపెట్టాలని ప్రతిపక్షం కోరుతుందా? అన్న ప్రశ్నకు సుమ్మోటికి కాదని సుందరయ్యగారు జవాబిచ్చారు. పైపెచ్చు ప్రభుత్వమే ఆ విధంగా కోరుకున్నదనిజవాబిచ్చారు. యూనివర్సిటీ వైపందిన కార్యకలాపాల్లో ప్రభుత్వ పక్షం - ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ప్రభుత్వ పక్షంలో పెత్తనంచేసే గ్రూపు - జోక్యం కల్గజేసుకుంటూన్నదని అన్నారు. ఈ గ్రూపు యూనివర్సిటీలలో గ్రూపు రాజకీయాలను ప్రవేశపెడుతున్నదని అన్నారు. సెలెక్టు కమిటీ నుండి విద్యావేత్త అయిన శ్రీఎల్చూచేను తీసివేయడం అందుకు మచ్చుతునక అన్నారు.

ఎల్చూచే గ్రూపును మీరు బలపరుస్తారా? అనిఒక విలేఖరి వ్యాఖ్యానించగా శ్రీ సుందరయ్యగారు "తమ పార్టీకి అటువంటి గ్రూపు తగాదాలతో ఎటువంటి నిమిత్తములేదని, సమస్యనుబట్టి మంచి చెడ్డలను నిర్ణయించుకుంటామ"ని అన్నారు.

కమ్యూనిస్టు భావాలు విద్యార్థులలోను, ఉపాధ్యాయులలోను, విద్యావేత్తలలోను గూడా వ్యాప్తి పొందుతున్నాయనీ, అటువంటప్పుడు యూనివర్సిటీలలో అటువంటి భావాలను కల్గిన వారిని తొలగించాలని ప్రభుత్వం ఎందు కనుకోవాలనీ శ్రీ సుందరయ్యగారు అన్నారు.

అసాధారణ పరిస్థితులలోను, మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ సూత్రాలను అమలుజేయలేని పరిస్థితుల్లోనూ, మరీ అధ్వాన్న పరిస్థితులు ఏర్పడినప్పుడూ యూనివర్సిటీ వ్యవహారాల్లోనూ ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని అన్నారు. అప్పుడు ప్రభుత్వం ఒక విచారణ కమిటీని నియమించవచ్చునన్నారు.

తన సమాధానాన్ని ఇంకా విపులీకరిస్తూ శ్రీ సుందరయ్యగారు, యూనివర్సిటీవైపందినవ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం మితిమీరినప్పుడే అక్కడ అధ్వాన్న పరిస్థితులు ఏర్పడు తున్నాయని అన్నారు. యూనివర్సిటీల పరిపాలనానిర్వహణ సూత్రాలను వివరిస్తూ, వైస్‌ఛాన్సలర్‌ను ఎన్నుకునే పద్ధతే నిజమైన ప్రజాస్వామిక విధానానికి ప్రాతిపదిక అవుతుందనీ, నామినేషన్ పద్ధతిమాత్రం పనికిరాదనీ అన్నారు.

కేరళ విషయంలోకూడా మీరు ఇదే మాత్రాలు పక్కింపజేయాలని కోరతారా? అని అడిగిన ప్రశ్నకు కేరళ యూనివర్సిటీ బిల్లును ఇంకా పరిశీలించిన మీదట అది సవ్యంగా లేదనుకుంటే ఆంధ్ర కమిటీ కేంద్ర కమ్యూనిస్టు కమిటీకి తన అభిప్రాయాన్ని పంపిస్తుందనీ సెంట్రల్ కమిటీ అందుపై తన నిర్ణయాన్ని తెలుపుతుందనీ సుందరయ్యగారు అన్నారు.

శాసన మండలి ఉపాధ్యక్ష పదవి

శాసనమండలి ఉపాధ్యక్ష పదవికి ఎందుకు పోటీచేయలేదో శ్రీ సుందరయ్యగారు వివరించుతూ ఈ పోటీ పెట్టే విషయం కమ్యూనిస్టు పక్షం ఒక్కటే నిర్ణయించవలసిన దేలేదనీ, మొత్తం ప్రతిపక్ష పార్టీలన్నిటికీ చెందిన సమస్యగా దీనిని భావించామనీ అన్నారు.

కమ్యూనిస్టుల మినహా మిగిలినవన్నీ పక్షాలవారుతీసుకొన్న తర్వాతకూడా శాసనసభలో పి.డి.ఎఫ్ కమ్యూనిస్టు పక్షమని పేరుంచడంలో సబబు ఏమిటి? అని అడిగిన ప్రశ్నకు తమ రాష్ట్రకమిటీ అగస్టు 5 వ తేదీన హైద్రాబాదులోసమావేశమైనప్పుడు ఈ విషయమై నిర్ణయించుతుందని అన్నారు.

సమిష్టికృషికి వీలుగా, కనీస క్రమశిక్షణ సూత్రాలతో, శాసనసభలో తమతో కలిసి పనిచేయగోరే స్వతంత్రులు ప్రజాస్వామికవాదులు కలిసివున్న విశ్వసంఘటనగానే ఇది ఉండాలని తాము అభిలషిస్తున్నట్లు సుందరయ్యగారు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఇదేపేరు ఉంచాలనిగాని, వేరేపేరు పెట్టాలనిగాని నిర్ణయించ వచ్చునన్నారు.

తమ పార్టీని రద్దుచేసుకొని పి. డి. ఎఫ్. నుండి వైదొలగి వెళ్ళిపోయిన వారు మేము ఇదేపేరు ఎందుకు ఉంచుకోవాలనిప్రశ్నించడం ఏమిటి? వారికా అధికారం ఎక్కడనుండి వచ్చింది? పి. డి. ఎఫ్. పేరు ఏ పార్టీయొక్క గుత్త సొమ్ము కాదు గదా! ప్రస్తుతం ఉన్న పి. డి. ఎఫ్ కమ్యూనిస్టు బ్లాకులో ఉన్న శ్రీ అనంతరెడ్డి, బోల్లెక్ వార్, జె. లక్ష్మారెడ్డి, సి. వెంకటరెడ్డిగార్లు కమ్యూనిస్టులుకారు. వారు స్వతంత్ర సభ్యులు. మేము దీనిని కమ్యూనిస్టు బ్లాకు అని అంటే వారు అభ్యంతరం చెప్పవచ్చు. అంతేకాదుకమ్యూనిస్టులు పి. డి. ఎఫ్. టిక్కెట్టుపైనే 1957 ఎన్నికలలో పోటీచేసి కమ్యూనిస్టులు గెల్చిన తర్వాత పి. డి. ఎఫ్ పేరు కమ్యూనిస్టుపార్టీ వాడకూడదని ఎల్లాగ అనగలరు?"

5 వ తరగతి వాచకంపై విచారణ

బుద్ధుని గురించి వక్రభాష్యం చేసినందుకు

హైద్రాబాద్, జూలై 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన అయిదవ తరగతి వాచకంలో బుద్ధుని జీవిత విశేషాలు తప్పుగా వ్రాయబడినవనివచ్చిన సమాచారంపై ప్రభుత్వం విచారణ జరిపిస్తామందని నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ విషయమై కొన్ని వార్తాపత్రికల్లో సంపాదకీయాలు ప్రచురించబడినవంగతి పాఠకులకు విదితమే. ఈ లేఖల్ని ప్రభుత్వ ప్రతినిధి దృష్టికి తేగా, ప్రభుత్వం వాటిని పరిశీలించిందని, ఈ భాగాన్ని తీసివేయాలో, సవరించాలో సూచించవలసిందిగా ప్రభుత్వం ప్రచురణ శాఖను కోరిందని ఆ ప్రతినిధి తెలిపారు.

ఆహార పరిశ్రమలకు అభివృద్ధి సమితి

న్యూఢిల్లీ, జూలై 9

ఆహార పరిశ్రమల అభివృద్ధికి తగు సలహా లివ్వడంకోసం కేంద్ర ప్రభుత్వం ఒక అభివృద్ధి సమితిని నియమించింది.

పీనుపప్పు, మొరగాయల నిల్వ బిస్కట్లు, బిళ్ళలు, చాకొలేట్లు, కోకోపొడి, గ్లూకోజు, లెమనేడు, పిండిమరలు, పొలు, మొట్టు మున్నగు పరిశ్రమలను పర్యవేక్షిస్తూవుంటాయి.

పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షా అధ్యక్షతను ఈ సమితి వారు జూలై 16 వ ప్రథమ సమావేశం జరుపుతారు. ఈ సమితికి బిస్కట్ నిర్మాతల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి.సి. ఖన్నా అధ్యక్షులుగా వుంటారు. పారిశ్రామిక వేత్తలు, కార్మికులు, సాంకేతిక నిపుణుల ప్రతినిధులు సమితిలో సభ్యులుగా వున్నారు.

యుద్ధం లేనిదే తూపిరి నిలవని ప్రబుద్ధులు!

లాహోర్, జూలై 10

ఏ తగాదా పరిష్కార సందర్భంలోనుకూడా పాకిస్తాన్ భారతదేశంతో ఎన్నటికీ యుద్ధానికి దిగబోదని ఇటీవల ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ చేసిన ప్రకటనను ఖండిస్తూ ముస్లిం లీగు జాయకుడు మంతాజ్ ఖాన్ దౌలతానా, నిజామి ఇస్లామీ పార్టీ నాయకుడు మౌలీ ప్రధాని అయిన చౌదరీ మహమ్మదలీ నేడు ప్రకటనలు చేశారు.

"భారతదేశంతో యుద్ధం లేనిదే మనకు మనుగడేలేదు. అలాంటప్పుడు దానితో ఏవాటికీ యుద్ధానికి దిగబోమని నూన్ అనడం అక్షమార్హ కరమేకాదు - రాజనీతే అనిపించుకోదు.

"పరదేశాలతో యుద్ధం చేయాలని ఎవరు అనుకోరు. కాని యుద్ధంలేనిదే చావటం మాత్రం నా కిష్టంలేదు. కాలక నీటి తగాదా కాని, కాశ్మీర్ సమస్య కాని పరిష్కారం కావాలంటే దానికి పాకిస్తాన్ బలము, బలగాలతో గల సంబంధాల ప్రాబల్యమూ అధికాలు. ఈ రెండు సంకర్యాలలోను మాకా న్యాయం మన పక్షాన వుంది." అని దౌలతానా తన ప్రకటనలో పేర్కొన్నారు.

మహమ్మదలీ చేసిన ప్రకటనలో ఇలా వుంది:

పాకిస్తాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ భారతదేశంతో యుద్ధానికి దిగదు అని నూన్ చేసిన ప్రకటన మందే కరడాగట్టి పాంపినట్లుంది. ఈ వైఖరిని భారతదేశం పాకిస్తాన్ కార్పల్యంలాగానే పరిగణిస్తుందికాని పాకిస్తాన్ శాంతివాంఛగా పరిగణించదు. సమయానుకూలాలు యుక్తాయుక్తాలు తెలియకుండా మాట్లాడ్డంలో ప్రస్తుత ప్రధాని బాగా పేరు పొందారు. ఇప్పుడాయన అందులో మరీ మందుకుపోయారు. బలంచూపి వ్యతిరేకించ లేకపోతే పోరు ఇలాంటి పిరికితనం చూపడం పాడికాదు. ప్రధాని ఏపరిస్థితి రాకూడదని ఆశిస్తున్నారో ఆ పరిస్థితి రావడంకోసం దీనితో భారతీయుల మరీరెచ్చుకాటు జాపిస్తారు.

దక్షిణ వియత్నామ్ దురాక్రమణ చర్య

లండన్, జూలై 9

దక్షిణ వియత్నామ్ సైనికదళాలు కాంబోడియా భూభాగంలోకి సైలు దూరం చొచ్చుకువచ్చి తమ భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నవని లండన్‌లోని కాంబోడియా రాయబార కార్యాలయంవారు ఈవేళ ప్రకటించారు.

దక్షిణ వియత్నామ్ దురాక్రమణ చర్యలకు ఇది తిరుగులేని నిదర్శనమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భారత పాకిస్తాన్లలో అంధుల సంఖ్య

లండన్, జూలై 10

కామన్వెల్త్ దేశాలలోవున్న మొత్తం 30 లక్షలమంది అంధులలోనూ 20 లక్షలమంది ఒక్క భారత పాకిస్తాన్‌లలోనే వున్నారని కలుసు శాఖ కార్యదర్శి అల్లాన్ లెన్నాక్స్ బాయిడ్ నిన్న నిక్కచ్చి చెప్పారు. మొత్తం ప్రపంచంలోని అంధులలో ఈ సంఖ్య నాల్గవశాతమన్నారు.

నిన్న రాయల్ కామన్వెల్త్ అంధ సంఘానికి అతడు అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని చెప్పారు.

జపానుతో ముడి ఇనుము వ్యాపారం

న్యూఢిల్లీ, జూలై 10

ఈ సంవత్సరం జపానుకు ముడి ఇనుము సరఫరా చేసే విషయమై జపాను పారిశ్రామికవేత్తలతో చర్చించడంకోసం భారత వాణిజ్య పరిశ్రమలశాఖ సంయుక్త కార్యకర్త శ్రీ డి. పాండ్యి నాయకత్వాన ఒక ప్రతినిధి బృందం నేడు టోకియోకు బయలుదేరింది.

అంకారా, జూలై 10

ఇటీవల ఘాజియాంటాలో పాకిస్తానీల శాల్పులకు గురై అసువులు బాసిన అనిస్టెంటు కలిసెస్టెట్ శ్రీ విశ్వంభరనాథ మెహరా కార్యకుటుంబాలకు ప్రభుత్వం అయిదువేల రూపాయల ధరణం ఇచ్చింది. అమెరికన్ శ్రీమతి లేకలీరమణబైర్, పదిమంది పసిబిడ్డలను ఎత్తుకొని కన్నీళ్ళు తరకలు కాగా అభరణాన్ని స్వీకరించింది.

నేటినుండి కాకినాడ-మెజిస్టిక్‌లో

మద్రాస్ టాకీస్‌వారి

పాయల్

(హిందీ)

* పద్మిని * సునీల్‌దత్ * డేవిడ్
* బేబినాజ్ * అగా * రాగిణి

మ్యూజిక్: హేమంతకుమార్

— సవయగ

ఒకే లక్ష్యము...

వ్యవసాయ సాగుబడికి, పరిశ్రమలకు దిక్కులి ఉపయుక్తమైన హైస్పీడ్ డీజెలు ఇంజనులు భారతదేశములో తయారు చేయుటకు కిర్లోస్కర్ కంపెనీవారే మార్గ దర్శకులు. కిర్లోస్కర్ వారి ఇంజనులు శ్రేష్ఠతకు భారతదేశములోనే కాక, ప్రపంచ మందంతటనూ, ప్రఖ్యాతి గాంచినవి. అయితే కిర్లోస్కర్ వారి ఇంజనులు యింత ప్రసిద్ధి లోనికి వచ్చుటకు కారణ మేమి? కిర్లోస్కర్ వారు ఆదినుంచియు హైస్పీడ్ డీజెల్ ఇంజనులను తయారు చేయుటయందే వారి లక్ష్యమును కేంద్రీకరించి యుండిరి. హైస్పీడ్ డీజెల్ ఇంజనుల ఉత్పత్తియే వారి ఆశయము, లక్ష్యము. దూరదృష్టికల వారందరు, కిర్లోస్కర్ ఇంజనులనే కోరి, అవి లభించే వరకు వేచియుండటానికి కూడా సిద్ధపడుదురు. కారణ మేమంటే ఈ ఇంజనులు శక్తివంతముగా పనిచేయుటలో సాటిలేనివి జగద్విదితమే.



కిర్లోస్కర్
5 హార్స్ పవర్
హైస్పీడ్ ఇంజను

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్, కర్కీ, పూనా-3

KOE/TE—1 (A)/58 TOM & BAY (Advt.) P. Ltd.

సంపాదకవర్గం: కొలూరి హనుమంతరావు (అధ్యక్షులు); కాళ్లకూరి కాళిగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, క్రింద, & పబ్లిషర్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరఫున కాళ్లకూరి కాళిగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.